

నిష్పక్షపాత వార్తల నిజరూపం
**నేటిధాత్రి**®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 23-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 160 రూ॥ 6.00


# గాలిలో చెక్కర్లు బాలుడి కృష్ణ లీలలు? ఎపిసోడ్-2









## నిజాలు తట్టుకోలేక “నేటిధాత్రి” మీద

# “డీసీ” చిందులు?

### సుద్దపూస ముచ్చట్లు కాదు “బాలకృష్ణ” అక్రమ నిర్మాణాలు ఆపు?







“సీఎం రేవంత్ రెడ్డి” శాఖలో “డీసీ” అవినీతి చీడపురుగు?

- ”డీసీ” బాలకృష్ణ అక్రమాలకు అంతులేదు.. లంచాలకు కొదువ లేదు!?
- ఎమ్మెల్యే పేరు చెప్పి అక్రమ నిర్మాణ దారుల నుంచి వసూళ్ల మీద వసూళ్లు?
- ”నేటిధాత్రి” అంతు చూస్తానని డీసీ బెదిరింపులు?
- కేసులు పెట్టిస్తానని “నేటిధాత్రి” కి డీసీ హెచ్చరికలు?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ”నేటిధాత్రి” కేసులకు భయపడే పత్రిక కాదు!
- 22 సంవత్సరాల ప్రయాణంలో “నేటిధాత్రి” కి బెదిరింపులు కొత్త కాదు!
- ”నేటిధాత్రి” వార్తలు నిందలు కాదు నిజాలు!
- డీసీ సాగిస్తున్న అక్రమాలపై అక్షర సత్యాలు!
- డీసీ బాలకృష్ణ మీద వెలువెత్తుతున్న నిరసనలు?



## గాలిలో చెక్కర్లు బాలుడి కృష్ణ లీలలు? ఎపిసోడ్-3

## “హైడ్రా”కు “కులం” అడ్డొచ్చిందా!?




## హైడ్రా లక్ష్యాలకు డీసీ బాలకృష్ణ తూట్లు!?

### అక్రమ సంపాదన కోసం అక్రమ నిర్మాణాలకు నోటి మాట అనుమతులు?

- అక్రమ కట్టడాలపై హైడ్రా చర్యలు...మున్సిపల్ అధికారుల అడ్డగోలు అనుమతులు!?
- అభివృద్ధికి ఆనవాలుగా హైడ్రా ముందడుగులు.. అక్రమ కట్టడాల వెనుక మున్సిపల్ అధికారులు?
- హైడ్రా కూల్చివేతల పక్కనే అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారుల అనుమతులు!
- మున్సిపల్ అధికారుల అడ్డగోలు అనుమతులతో అంతస్తుల మీద అంతస్తులు!
- అక్రమ నిర్మాణ దారులకు అండగా మున్సిపల్ అధికారులు?
- నగర పర్యావరణం కోసం పని చేస్తున్న హైడ్రా అధికారులు?
- హైడ్రా లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్న మున్సిపల్ అధికారులు?
- హైడ్రా ను సవాలు చేస్తున్న డీసీ!?
- అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న డీసీ?
- డీసీ లంచాలకు అడ్డు అదుపు లేదు..అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు.
- “డిసి”ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పట్టిన గ్రహణం అంటున్న ప్రజలు?
- డీసీ కళ్ళు గప్పి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయా?
- డీసీ దృష్టిలో లేకుండానే అక్రమ కట్టడాలు సాగుతున్నాయా?
- అదే నిజమైతే హైడ్రా కన్నా ముందే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

- ప్రజా ప్రభుత్వానికి “హైడ్రా”ఒక వరం
- డీసీ అక్రమ అనుమతులు ప్రజా ప్రభుత్వానికి శాపం
- అంజయ్య నగర్ లో కూలిపోయిన అక్రమ నిర్మాణం లో ఇద్దరి కార్మికుల మృతి..ఈ పాపం “డీసీ” ది కాదా?
- అక్రమ నిర్మాణాలకు “డీసీ” కి సంబంధం లేకుంటే కింది స్థాయి ఉద్యోగస్తులపై చర్యలెందుకు లేవు!
- వాస్తవాలు అంగీకరించి హైడ్రా కు సహకరించు!

12లో

- అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై ప్రతాపం చూపించు!





నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22nd ANNIVERSARY

బుధవారం 23-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 160 రూ॥ 6.00



# నిమ్స్ అధికారిపై అక్రమాస్తుల వేట

- అక్రమాస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ అరెస్ట్
- రూ.6.13 కోట్ల ఆస్తులు గుర్తింపు.. మరో 7 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు
- కూకట్‌పల్లి, మణికొండ, పేట్‌బషీరాబాద్‌లో ఫ్లాట్లు.. పలు జిల్లాల్లో ఓపెన్ ప్లాట్లు
- బ్యాంకులు, పోస్టాఫీసు, ప్రైవేట్ సంస్థల్లో భారీగా డిపాజిట్లు.. 517.8 గ్రాముల బంగారం స్వాధీనం



హైదరాబాద్, నేటిధాత్రి:
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఎన్.లక్ష్మీభాస్కర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. కాసేపట్లో ఆయనను కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. హైదరాబాద్ ఎర్రగడ్డలోని ఆయన నివాసంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచి ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

### పలు ప్రాంతాల్లో స్థిరాస్తులు

సోదాల్లో కూకట్‌పల్లి, మణికొండ, పేట్‌బషీరాబాద్ ప్రాంతాల్లో లక్ష్మీభాస్కర్‌కు ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట్‌లో నాలుగు ఓపెన్ ప్లాట్లతో పాటు విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఓపెన్ ప్లాట్ ఉన్నట్లు గుర్తించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

### బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనూ డిపాజిట్లు

బ్యాంకు ఖాతాల్లో రూ.41 లక్షలు, పోస్టాఫీసులో రూ.12 లక్షలు డిపాజిట్ల రూపంలో ఉన్నట్లు గుర్తించారు. ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ.35 లక్షలు, మ్యూచువల్ ఫండ్లలో రూ.29.55 లక్షలు పెట్టుబడులు పెట్టినట్లు సోదాల్లో బయటపడిందని తెలిపారు.

### బంగారం, కార్లు, ద్విచక్ర వాహనాలు


లక్ష్మీభాస్కర్‌కు చెందిన 517.8 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడీ, టాటా నెక్సాన్ సహా మూడు కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా వంటి నాలుగు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు రూ.5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.

### మొత్తం ఆస్తుల విలువ రూ.6.13 కోట్లు

సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా లక్ష్మీభాస్కర్‌కు సంబంధించిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.6.13 కోట్లు ఉంటుందని లెక్కించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.


### వివాదాస్పద ఫ్లాట్‌కు రూ.1.30 కోట్లు

వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలుకు రూ.1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు సోదాల్లో గుర్తించామని అధికారులు వెల్లడించారు. అలాగే తన సన్నిహితులకు రూ.1.33 కోట్లు అప్పుగా ఇచ్చినట్లు గుర్తించామని తెలిపారు. లక్ష్మీభాస్కర్‌కు సంబంధించిన అదనపు ఆస్తులపై ధ్రువీకరణ కొనసాగుతోందని ఏసీబీ అధికారులు వివరించారు.






# ముఖ్య ప్రభుత్వ శాఖల్లో అవినీతి చీడ




- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- అవినీతిలో అగ్రస్థానం రెవెన్యూశాఖదే
- మున్సిపల్, రిజిస్ట్రేషన్, పౌరసరఫరా శాఖలది తర్వాతి స్థానం

- ప్రభుత్వం ఏమార్పు తెచ్చినా అధికార్లకు వరంగా మారుతున్న వైనం
- అందలాలెక్కుతున్న అక్రమార్కులు
- సామాన్యులకు ఇక్కట్లు
- పాలనలో మార్పులు సామాన్యులకు శాపంగా మారుతున్న వైనం
- ఇందుకు కారణం అవినీతి అధికారులే
- ప్రతి మార్పుతో కొత్త అవినీతి దందా
- రైతుల పరిస్థితి మరీ దారుణం
- ధరణి పోర్టల్ పుణ్యమాని హక్కులు కోల్పోయిన రైతులు
- సరిదిద్దాలంటే లక్షల్లో డిమాండ్?
- తాము చేయని తప్పుకు బలవుతున్న రైతులు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండే మున్సిపల్ (పురపాలక), రెవెన్యూ (భూపరిపాలన), సివిల్ సప్లైస్ (పౌరసరఫరాలు), రిజిస్ట్రేషన్ల శాఖలలో అవినీతి వేళ్లూనుకుపో యింది. తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (తెలంగాణ ఏసీబీ) నివేదికల ప్రకారం, రాష్ట్రంలో నమోదవుతున్న మొత్తం అవినీతి కేసులలో సింహభాగం ఈ శాఖల అధికారులపైనే ఉంటున్నా యి. 2025 బడ్జెట్ మరియు 2026 నాటి అధికారిక గణాంకాల ఆధారంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ రాబడికి జరుగుతున్న నష్టం తీవ్రంగా వుంటున్నాయి. తెలంగాణ ఏసీబీ నివేదికల ప్రకారం, రాష్ట్రంలో అవినీతి నిరోధక చర్యలు భారీగా పెరిగాయి. 2025 సంవ త్సరంలో అత్యధికంగా 199 అవినీతి కేసులు నమోదు కాగా, 273 మంది అధికారులను ఏసీబీ అరెస్టు చేసింది. అవినీతిలో రెవెన్యూశాఖ ప్రథమ స్థానంలో కొనసాగుతోంది. కేవలం ఒకే ఏడాదిలో 45 మందికి పైగా రెవెన్యూ అధికారులు (అడిషనల్ కలెక్టర్లు, తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు) లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. అవినీతిలో రెండో స్థానం మున్సిపల్? శాఖదే. మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లతో కలిపి ఏడాదికి సగటున 24 నుండి 50 మంది వరకు అధికారులు ఏసీబీ వలకు చిక్కుతున్నారు.లంచాల వ్యవహారంలో రిజిస్ట్రేషన్ల శాఖ టాప్ 3లో నిలిచింది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే సబ్-రిజిస్ట్రార్లపై 52 అవినీతి కేసులు నమోదయ్యా యి. ఈ నాలుగు కీలక శాఖల్లో అవినీతి కారణంగా సామాన్య ప్రజలు మానసిక, ఆర్థిక వేధింపులకు గురవుతున్నారు. రైతులు, సామాన్యులు తమ భూములను ఆన్‌లైన్ (మ్యుటేషన్) చేసుకోవాలన్నా, వారసత్వ మార్పిడి చేయాలన్నా రెవెన్యూ అధికారులు లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినదానికి, చదవడా నికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


TQRCG

షామీర్‌పేట తహశీల్దార్ ఒకరు రూ.10 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడటం, నిజామాబాద్ మున్సిపల్ రెవెన్యూ అధికారి వద్ద రూ.6 కోట్ల అక్రమాస్తులు దొరకడం ఇందుకు ఉదాహరణ. లంచం ఇవ్వని పక్షంలో ఫైళ్లను ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. ఇళ్ల నిర్మాణ అనుమతులు లేఅవుట్ క్రమబద్ధీకరణ (ఎల్‌ఆర్‌ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న సామాన్యులను మున్సిపల్ అధికారులు తీవ్రంగా వేధిస్తున్నారు. ఉదాహరణకు, జగిత్యాల మున్సిపల్ ఆఫీస్‌లో ఏసీబీ జరిపిన తనిఖీల్లో వేలాది ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను లంచాల కోసం కావాలనే పెండింగ్‌లో ఉంచినట్లు తేలింది. అలాగే, మున్సిపల్ నిధుల దుర్వినియోగం వల్ల మౌలిక వసతులు దెబ్బతింటున్నాయి. పౌరసరఫరాలశాఖ అధికారుల అవినీతి కారణంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం(పీడీఎస్) పక్కదారి పడుతోంది. మిల్లు యజమానులతో కొందరు అధికారులు కుమ్మక్కై రేషన్‌బియ్యాన్ని, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్‌లో పీడీఎస్ లారీలను వదిలేసేందుకు సివిల్ సప్లైస్ మేనేజర్ 75,000 లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడ్డారు.ప్రజలు తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రిజిస్ట్రార్? ఆఫీసులకు వెళ్తే, అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు, దళారుల ద్వారా లంచాలు ఇస్తేనే పని జరుగుతోంది. వరంగల్, సరూర్‌నగర్ వంటి ప్రాంతాల్లో సబ్-రిజిస్ట్రార్లు 10 లక్షల నుండి 15 లక్షల వరకు లంచా లు డిమాండ్ చేసిన ఉదాహరణలు ఉన్నాయి. ఏసీబీ దాడుల్లో వందలాది పూర్తి

04లో

# ఆ వర్గాల కోసమే సంక్షేమ పథకాలు

- దళిత, గిరిజనుల అభివృద్ధే లక్ష్యం: సీఎం
- ఇందిరమ్మ ఇళ్లలో 31% దళితులు.. 17% ఎస్టీలు



హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్, నేటిధాత్రి:
దళితులు, ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చిన ఘనత ఇందిరాగాంధీదేనన్నారు.
రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.
అత్యాచార బాధితులకు పరిహారం బడ్జెట్‌తో సంబంధం లేకుండా వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చదువుతోనే అట్టడుగు వర్గాల జీవితాల్లో మార్పు వస్తుందని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు.

# రిమ్స్ ఘటనకు సీఎం బాధ్యత వహించాలి!

## మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి: కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరో 23 మంది గాయపడిన నేపథ్యంలో వారికి మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని కోరారు.
రిమ్స్‌లో నిర్వహణ లోపాలు, ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడటంతోనే ప్రమాదం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రం




లోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయించాలని డిమాండ్ చేశారు.
చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యుత్ నిర్వహణలో సర్కారు విఫలం!

## రైతులకు 24 గంటల కరెంట్ ఎక్కడ?: హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, ప్రస్తుత ప్రభుత్వం 7 గంటలకు మించి సరఫరా చేయడం లేదని విమర్శించారు. 4 వేల మెగావాట్ల సామర్థ్యమున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో కేవలం 400 మెగావాట్లే ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. ఎన్టీపీసీ



800 మెగావాట్ల ప్లాంట్ ఇస్తామన్నా ప్రభుత్వం నిరాకరించిందని ఆరోపించారు. తక్కువ వోల్టేజీ విద్యుత్‌తో రైతుల మోటార్లు కాలిపోతున్నాయని హరీశ్‌రావు విమర్శించారు.

# అప్రమత్తంగా ఉండండి

## అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హైడ్రా, పోలీసు కమిషనర్లు, ఇతర శాఖల అధికారులకు సూచించారు.
రోడ్లు, ప్రధాన కూడళ్లలో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నియంత్రణ గదులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.






# Corruption plagues key government departments





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- Public facing hardships • Government revenue suffers losses
- Revenue Department tops the list for corruption
- Municipal, Registration, and Civil Supplies departments follow
- Administrative changes often turn into opportunities for officials to profit
- Corrupt individuals thrive • Hardships for the common man




- Administrative reforms becoming a curse for the public
- Corrupt officials are the root cause
- Every change paves the way for new corrupt practices
- Farmers face a dire situation
- Farmers losing rights due to issues with the Dharani portal
- Exorbitant sums demanded for rectifications
- Farmers paying the price for errors they did not commit

**Hyderabad , NetiDhathri :**
Corruption has become deeply entrenched in departments that interact directly with the public in Telangana—specifically the Municipal, Revenue (Land Administration), Civil Supplies, and Registration departments. According to reports from the Telangana Anti-Corruption Bureau (ACB), the majority of corruption cases registered in the state involve officials from these departments. Data regarding the 2025 budget and official statistics up to 2026 highlight the severe difficulties faced by the public and the significant loss of government revenue. ACB reports indicate a substantial increase in anti-corruption measures across the state; in 2025 alone, a record 199 corruption cases were registered, and 273 officials were arrested. The Revenue Department continues to hold the top spot for corruption. In a single year, over 45 revenue officials—including Additional Collectors, Tahsildars, and Revenue Inspectors—were caught red-handed accepting bribes. The Municipal Department ranks second in corruption; on average, between 24 and 50 officials, including Municipal Commissioners and Assistant Engineers, fall into the ACB's net annually. The Registration Department ranks third regarding bribery, with 52 corruption cases registered against Sub-Registrars in just two years. Corruption within these key departments subjects the general public to both mental and financial harassment. Revenue officials demand bribes running into lakhs of rupees from farmers and common citizens seeking online land mutation or the transfer of land titles through inheritance. Instances such as a Shamirpet Tahsildar being caught accepting a ¹ 10 lakh bribe and the discovery of ¹ 6 crore worth of disproportionate assets with a Nizamabad municipal revenue official illustrate this issue. Files are kept pending for years if bribes are not paid. Municipal officials also severely harass ordinary citizens who apply for house construction permits or layout regularization (LRS). For instance, inspections conducted by the ACB at the Jagtial municipal office revealed that thousands of LRS applications were deliberately kept pending to extract bribes. Similarly, the misappropriation of municipal funds is undermining basic infrastructure. Corruption among Civil Supplies officials is leading to the diversion of ration rice (PDS) meant for the poor; some officials are colluding with mill owners to illegally transport ration rice and government-procured grain. In Komaram Bheem Asifabad, a Civil Supplies Manager was caught demanding a bribe of ¹ 75,000 to release PDS lorries. When citizens visit registrar offices for property registration, work often proceeds only if bribes are paid through unauthorized document writers or middlemen. There are instances in areas like Warangal and Saroornagar where sub-registrars demanded bribes ranging from ¹ 10 lakh to ¹ 15 lakh. ACB raids uncovered hundreds of completed registration documents that had been withheld in offices—denied to the common public—solely to extort bribes.

**Avenues for Corruption**
In the Registration Department, practices such as understating land market values and facilitating stamp duty evasion result in the diversion of lakhs of rupees in government revenue—routed through middlemen—at individual sub-registrar offices. An ACB investigation revealed that agents paid over ¹ 42 lakh in bribes to just two officials at the Warangal Sub-Registrar office. Irregularities in the milling of government-procured paddy and the smuggling of ration rice have become rampant in the Civil Supplies Department. Inspections by the Vigilance and Enforcement wing uncovered irregularities involving government paddy worth ¹ 327.14crore—attributed to corruption by rice millers—within a span of just three weeks; consequently, the government had to recover ¹ 715 crore from the mills. In the Municipal Department, corruption stems from the incorrect calculation of property taxes and the under-assessment of commercial buildings. Municipal corporations suffer revenue losses amounting to crores of rupees due to officials accepting bribes to authorize illegal constructions and engaging in tax assessment fraud. Corrupt officials amass assets disproportionate to their known sources of income through various illicit means; raids conducted by the ACB on the residences of just 15 major offenders unearthed illegal assets worth ¹ 96.13 crore—funds that rightfully belonged to the government. It is noteworthy that assets worth ¹ 250 crore were discovered in the possession of just one former HMDA director.

**Parallel Revenue System**
Fearing that they might get caught if they demanded bribes directly, officials in revenue offices established an organized network. This is known as the "parallel revenue system." Every office employs unofficial computer operators or private staff—hired at the personal expense of the Tahsildar or Sub-Registrar rather than on the government payroll. These individuals hold the computer login passwords. Their primary responsibilities include collecting bribes from farmers and processing files online. Following the abolition of the VRO system, the digital signatures of Tahsildars and Naib Tahsildars have become extremely powerful tools; online approvals using these digital keys are not granted unless a bribe is paid. Fixed unofficial rates exist for specific tasks: issuing a new passbook or processing a mutation costs between ¹ 20,000 and ¹ 1,00,000 per acre, while land-use conversion entails kickbacks ranging from 2% to 5% of the land's value. Deals involving lakhs of rupees are struck to clear court stay orders or resolve disputes over contested lands. Revenue corruption has become a curse for farmers whose livelihoods depend on the land; driven by greed for bribes, officials alter records overnight. Poor farmers are being left destitute because the names of genuine farmers—who have cultivated the land for decades—are being removed from online records and replaced with the names of landlords or realtors who pay bribes. Common people are wearing themselves out making endless rounds of Collectorates and RDO offices to rectify errors in online records or to correct discrepancies in land extent. Even when grievances are filed on the 'Dharani' portal or the new land records system, files do not move unless a bribe is paid. Due to incorrect names in the records or the failure to process land mutations, farmers are deprived of government assistance such as 'Rythu Bharosa' (farm investment support), crop loss compensation, and free electricity. A digital passbook is mandatory for securing bank loans during emergencies or for crop investment; however, with revenue officials keeping these applications pending, farmers are forced to turn to moneylenders and fall into a debt trap. There are numerous instances in Telangana where farmers, unable to endure the ordeal of running between offices or afford bribes to reclaim their own land, have attempted suicide right in front of Tahsildar offices. Revenue officials account for over 40 percent of the individuals arrested annually by the Telangana Anti-Corruption Bureau (ACB). In the past, it was primarily Village Revenue Officers (VROs) who accepted bribes. However, recent ACB raids have exposed Additional Collectors, RDOs, and Tahsildars accepting bribes running into crores, while also uncovering kilograms of gold and illicit assets worth hundreds of crores in their homes. Various vigilance reports clarify that hundreds of thousands of land-related applications across the state remain pending solely due to demands for bribes. This racket within the Revenue Department is the primary reason ordinary farmers are losing faith in the law and the government.

**Flaws in the Dharani/Land Records System**
Technical and administrative flaws within the Dharani portal—introduced in Telangana for land record management—and its subsequent reform, the 'Bhu-Bharathi' system, have become breeding grounds for corruption. Exploiting vulnerabilities in these digital systems—which were ostensibly launched to ensure transparency—certain high-ranking officials and middlemen have operated parallel empires of corruption. Government inquiries and forensic audit reports reveal that individuals illegally infiltrated the system by exploiting security loopholes in the Dharani portal's architecture. Land ownership rights were altered overnight via "secret backdoor logins" at higher levels, without the knowledge of local Tahsildars; consequently, genuine farmers remained unaware that their online records had been changed. When they discovered that their land had been transferred to someone else's name and began making the rounds of government offices to rectify the error, officials demanded bribes running into lakhs of rupees. A major flaw in the Dharani system is the inclusion of vast tracts of private patta lands in the government or prohibited lists due to incorrect survey numbers. Farmers became anxious when lands cultivated by their families for generations were suddenly placed on the prohibited list. The authority to remove land from this list (the appeal mechanism) rested solely with the District Collector or higher officials. Taking advantage of this, some officials and middlemen at collectorates fixed rates per acre and engaged in extortion to remove lands from the prohibited list. They also committed major frauds by exploiting technical glitches and loopholes in the web portal. In a major scam that came to light in January 2026, the police arrested 15 individuals. Using the "Inspect-Edit Application" option on the website, they would manipulate the computer screen to display a lower amount for the government-mandated registration or mutation fee challan. While collecting the full fee from farmers, they remitted only the lower amount to the government and pocketed the difference. This resulted in a loss of ¹ 3.95 crore in government revenue across just two districts. Under the old revenue system, there was a provision to appeal land disputes in MRO and RDO courts; however, those powers were revoked with the introduction of Dharani. Consequently, there was no avenue for the common person to obtain immediate redress for correcting erroneous data on the portal. Officials capitalized on this "vacuum" (a situation lacking accountability) by creating an environment where bribes became mandatory for any progress on a file. Due to the complex nature of the Dharani application process, farmers were forced to rely heavily on private internet centers or MeeSeva centers. In areas like Kalva Srirampur in Peddapalli district, Dharani portal operators and middlemen were caught red-handed by the ACB while accepting direct bribes from farmers to get their documents approved. While digitalization is a positive initiative, the failure to conduct proper land surveys at the ground level, the online migration of records containing existing errors, and the neglect of software security have turned the system into a curse for ordinary farmers and a boon for the corrupt.

**Municipal Department**
In Telangana, the Municipal Department ranks second only to the Revenue Department in terms of corruption. Capitalizing on the rapid growth of urbanization and the real estate sector, municipal officials and town planning staff are blatantly fleecing the public. Reports from the Telangana Anti-Corruption Bureau (ACB) reveal the following details: every common citizen and builder entering municipal offices becomes a target for extortion in various forms. Whether a common person wants to build a house or a builder intends to construct apartments, permission from town planning officials is mandatory. Despite the existence of an online system (TS-bPASS), officials visiting sites for inspection cite regulations to find fault, fix rates per square yard, and collect bribes. Even though the government has ordered the expedited clearance of Layout Regularization Scheme (LRS) applications, officials at the ground level process files only after receiving bribes. ACB inspections revealed that thousands of files in the Jagtial, Nalgonda, and Warangal municipalities were kept pending solely to extract kickbacks. Officials accept massive bribes to assess lower property taxes for commercial buildings and large malls; while this lines the officials' pockets, it causes a significant loss of revenue—amounting to crores of rupees—that should rightfully go to the municipalities. Commissions ranging from 10% to 20% are collected from contractors executing works related to roads, drainage systems, and streetlights in municipalities; bills for these works are cleared only upon the payment of bribes. Details of some major incidents where corrupt "big fish" within the municipal department were caught by the Anti-Corruption Bureau (ACB) are as follows: In the Warangal Municipal Corporation, a Town Planning Officer and a Building Inspector demanded a bribe of ¹ 5 lakh to grant permission for the construction of a commercial building. Acting on a complaint from the aggrieved party, ACB officials apprehended them red-handed. Subsequent searches revealed that the officer possessed *benami* (proxy-held) assets worth crores of rupees. The case involving Shiva Balakrishna—a former director of the Hyderabad Metropolitan Development Authority (HMDA), which falls under the purview of Municipal Administration—stands as the state's largest corruption case. Raids on his properties uncovered hundreds of acres of land and plots with a market value exceeding ¹ 250 crore, along with kilograms of gold and luxury watches. The ACB established that he had operated a parallel empire to facilitate layout permissions. Over the past two years, more than a dozen municipal commissioners and managers have been caught by the ACB while accepting bribes for routine tasks such as council resolutions and tender approvals. Because officials extract hefty kickbacks from contractors, the roads and drainage systems constructed are of poor quality; consequently, towns turn into hellish landscapes even after light rainfall. Ordinary middle-class citizens, aspiring to build homes with their lifelong savings, often end up in debt because they cannot navigate the bureaucratic hurdles of municipal offices or afford the exorbitant bribes demanded. Cities face inundation during the monsoon season because officials—in exchange for bribes—grant permits for buildings constructed on encroached lakebeds and storm-water drains. This rampant corruption within the municipal department not only undermines the living standards of urban residents but also makes a mockery of the government's slogan of transparency.

**New illegal Constructions**
This is the starkest contradiction currently prevailing in Telangana, particularly in the areas surrounding Hyderabad. On one hand, HYDRA is cracking down heavily on illegal constructions and encroachments on lakes, carrying out demolitions; on the other, corruption among municipal and town planning officials ensures that permissions for new illegal constructions continue to be granted. While one wing of the government machinery attempts to rectify past errors, another—driven by greed for bribes—repeats the same mistakes and runs a parallel racket. The underlying reality behind this conflicting situation is as follows: The government deployed HYDRA to protect Hyderabad from floods and safeguard the environment. HYDRA is ruthlessly demolishing massive structures, villas, and commercial buildings that have encroached upon Full Tank Levels (FTL) and buffer zones of lakes, storm-water drains (nalas), and government lands. It is true that these actions have instilled a sense of fear regarding illegal constructions among both the general public and builders. Yet, despite HYDRA's aggressive operations, municipal, GHMC, and HMDA town planning officials at the ground level have not changed their ways; instead, they are exploiting loopholes in the TS-bPASS system, which facilitates instant online approvals. Buildings approved via self-declaration must undergo field inspections within 15 days, and notices should be issued if any irregularities are found. However, officials are deliberately neglecting these inspections in exchange for bribes. They are altering land classifications—even in lake catchment areas and buffer zones—fabricating old records, and issuing permits for new constructions after accepting massive bribes. Caught between these systems, it is the common middle-class citizens who suffer the most. When an ordinary person buys a house or a flat, they check for Municipal Corporation or HMDA approval. Banks also grant loans based on the "official permission" documents issued by officials who accepted bribes. People invest their life savings into these properties. Yet, after the purchase, HYDRA steps in to demolish them; once construction is complete or the property is bought, HYDRA declares it to be lakebed land or an encroachment on a nala (drainage channel) and tears it down. The official who committed the wrongdoing faces no consequences, while the common citizen—who trusted the law and did not pay bribes—is left destitute. Addressing the challenges facing the government, the HYDRA chief himself stated that a list of officials who granted permissions for illegal constructions is being prepared and warned that criminal cases would be filed against them. Despite this, the corrupt network operating as a syndicate within the Town Planning Department remains active. They are continuing the racket of granting back-door permissions, even going so far as to hike bribe rates. Unless strict legal action is taken against the officials involved in wrongdoing, this vicious cycle—characterized by demolitions on one hand and new illegal constructions authorized through illicit means on the other—will persist.

**Registration Department**
The Registration Department (Department of Registration and Stamps) in Telangana has emerged as another major hub of corruption. When citizens visit Sub-Registrar offices to legally register the houses, plots, or agricultural lands purchased with their life savings, they face severe exploitation at the hands of middlemen and officials. Reports from the Telangana Anti-Corruption Bureau (ACB) detail how corruption operates as an organized network within this department, the hardships faced by the public, and the resulting financial loss to the government. Bribery in the Registration Department does not occur haphazardly; it follows a well-planned scheme. Unauthorized document writers and private agents (middlemen) operate behind every Sub-Registrar office. Bribe amounts are determined based on the property's registration value—typically ranging from 1% to 3% of the document value. These bribes are collected in advance through document writers and distributed as shares to Sub-Registrars and other staff members by the end of the day. Even though the government has introduced an online slot booking system, officials often raise objections citing minor errors in the documents. However, if a bribe is paid, the registration is completed within five minutes without any objections being raised. Despite continuous raids by the ACB on this department, the racket of bribery persists. Surprise inspections conducted by ACB officials at the Warangal Registration Office revealed the inner workings of this bribery system. A staggering ¹ 42 lakh in cash was seized from two private brokers; the ACB confirmed that this money had been collected from the public as bribes for the Sub-Registrars and subsequently arrested the officials involved. In Sub-Registrar offices around Hyderabad, the ACB recovered lakhs of rupees in unaccounted cash from the drawers of computer operators and from within office files. It was discovered that original registration documents were being withheld in the offices—denied to the common public—to extort bribes. Sub-Registrars often collude with realtors and builders, preparing documents that undervalue commercial or high-value lands to reflect lower market rates. This practice diverts crores of rupees in potential government revenue—specifically stamp duty and registration fees—away from the exchequer. Registrations are also being processed for government lands, assigned lands, and properties under litigation by temporarily removing them from the 'prohibited list' or by altering records. Bribes ranging from ¹ 5 lakh to ¹ 20 lakh per document are exchanged for these illicit activities. If a bribe is not paid, ordinary citizens are made to run from pillar to post for weeks on the pretext that the software server is down or that the link documents are incomplete. There are instances where the same property has been registered in the names of two or three different people, driven by greed for bribes. Consequently, ordinary buyers are forced to make the rounds of the courts. This crucial department, meant to safeguard the property rights of the common man, has become mired in a quagmire of corruption due to the self-interest of officials.

**Civil Supplies Department**
In Telangana, the Civil Supplies Department is a crucial entity intended to alleviate hunger among the poor. However, due to a corrupt syndicate involving certain high-ranking officials, field staff, and rice millers, the department has become a hub of corruption. Reports from the Telangana Vigilance and Enforcement Department and the Anti-Corruption Bureau (ACB) indicate that corruption within the department is not confined to a single office but operates as an organized network spanning from procurement centers to ration shops serving the poor. The Custom Milled Rice (CMR) scheme is the site of the department's largest scam. The government hands over paddy procured from farmers to rice millers for milling (processing into rice); however, millers often sell a portion of this paddy in the open market at higher rates and default on delivering the mandated rice quota to the government. Civil Supplies officials facilitate this malpractice in exchange for bribes amounting to crores of rupees. Ration rice, intended for the poor at ¹ 1 per kilogram, is diverted to the black market through the collusion of dealers and middlemen. This rice is transported to neighboring states or sold to poultry feed and bran mills, generating illicit profits worth crores. Furthermore, when farmers sell their produce at government procurement centers, they face fraud regarding weight measurements—specifically, deductions of 3 to 5 kilograms per quintal under the guise of "wastage" or "shrinkage" (known locally as tarugu). To secure a remunerative price or ensure timely bank deposits, farmers are often compelled to pay bribes to IKP center operators and officials. Recent raids conducted by Vigilance and ACB officials have revealed shocking facts. Surprise inspections by the Telangana Vigilance and Enforcement Department across hundreds of rice mills uncovered irregularities involving government paddy worth ¹ 327.14 crore; officials and millers colluded to show the stock on paper while siphoning it off at the ground level. Consequently, the government had to take stern action and issue recovery notices totaling approximately ¹ 715 crore. In Komaram Bheem Asifabad district, a District Civil Supplies Manager was caught red-handed by the ACB while demanding a bribe of ¹ 75,000 to illegally clear Lorries transporting ration rice. Such incidents have become commonplace in every district. Officials accustomed to bribery permit the distribution of poor-quality rice—old, rotten, or containing a high percentage of broken grains—supplied by millers to the poor, causing health issues among ration beneficiaries. Furthermore, when eligible poor families apply for new ration cards or seek to add names to existing ones, officials make them run from pillar to post for months. Cards are sanctioned only if bribes are paid through 'Meeseva' centers or middlemen. At procurement centers, farmers are forced to wait for days in the scorching sun, with officials citing "excess moisture content" as a pretext to delay acceptance. If it rains, the grain gets wet, causing further losses to the farmers. Unable to bear these hardships, they end up selling their produce to middlemen at lower prices. The government allocates a budget of thousands of crores of rupees to this department for subsidies intended for the poor; however, due to official corruption, these funds often line the pockets of middlemen instead of reaching the intended beneficiaries. Burdened by procurement costs and the failure to recover Custom Milled Rice (CMR), the State Civil Supplies Corporation has sunk deep into a debt trap.

**Audit of CMR Irregularities**
Acting on the directives of Chief Minister A. Revanth Reddy and Civil Supplies Minister N. Uttam Kumar Reddy, the government has initiated a state-wide audit to uncover CMR-related irregularities worth approximately ¹ 13,000 crore that have occurred over the past decade (since 2014). Vigilance and enforcement raids have been conducted against millers who violated regulations. So far, criminal cases have been registered against 72 millers across the state, and 32 individuals have been arrested; the Preventive Detention (PD) Act has also been invoked against some defaulters. The government issued fresh notices to millers with outstanding dues (for instance, ¹ 140 crore in the erstwhile Medak district and ¹ 238 crore in Peddapalli), setting a final deadline of the end of October 2026. It warned that assets would be attached under the Revenue Recovery Act if payments were not made by that time. Task force teams comprising special commandos were deployed to conduct physical inspections at the mills of the defaulting millers. Reports indicate that the Enforcement Directorate has also stepped in across certain districts. Protesting against the government's unilateral decisions, surprise raids, and penalties, the Telangana Rice Millers Welfare Association launched protests on September 9 and subsequently called for an indefinite shutdown (strike) of the mills. They presented 13 demands to the government, including an immediate halt to surprise vigilance raids, the implementation of distinct scientific testing standards for Kharif and Rabi season paddy, the clearance of pending bills, and the waiver of past penalties. Discussions with the Cabinet Sub-committee (September 18–19, 2026): The government initiated corrective measures to ensure that the strike did not disrupt the procurement of the upcoming new crop (paddy). On September 18, a Cabinet sub-committee led by Minister Uttam Kumar Reddy held an extensive meeting with miller representatives at the Assembly premises. The Minister clarified that the government views millers as partners rather than adversaries. He assured them that issues regarding tender prices and stock discrepancies would be resolved without imposing an undue burden on the millers, while also safeguarding public funds. The Minister appealed to them to call off the strike and cooperate with the government. Another meeting is scheduled to take place in four to five days (in the last week of September) to reach a final decision on these issues. For now, while maintaining a firm stance, the government is seeking a middle ground to resolve the millers' issues through dialogue.

**Government's Alternative Plan**
The Telangana government has devised a revolutionary alternative strategy to permanently curb the corruption, strikes, and blackmailing tactics associated with rice millers regarding Custom Milled Rice (CMR). To reduce reliance on millers, the government is implementing a major plan to entrust women's self-help groups (SHGs) with responsibilities ranging from grain procurement and storage to the operation of modern rice mills. To dismantle the millers' syndicate, the government is establishing an independent milling system through women's groups. It has specifically allocated 100 acres of land for the construction of state-of-the-art rice mills and warehouses managed by women. Under the 'Indira Mahila Shakti' policy, the government will provide subsidized loans, land, and infrastructure to enable women's groups to set up these modern rice mills. According to Ministers Ponguleti Srinivas Reddy and Komatireddy Venkat Reddy, these SHG-run rice mills will initially be launched as pilot projects in Khammam district (Nelakondapalli Mandal) and Nalgonda district. Under the new plan, women themselves will procure grain through IKP centers. Instead of handing the grain over to private millers, it will be transported directly to the mills operated by women's groups. The high-quality milled rice will then be supplied directly by these women's groups to government welfare hostels, the Civil Supplies Department, and the open market. This ensures accountability for every single grain. The government has introduced an alternative storage plan to address the excuses often cited by rice millers regarding a lack of adequate storage space. In the near future, modern, scientific grain storage centers with capacities ranging from 5 lakh to 10 lakh metric tonnes will be constructed with the participation of women's self-help groups. Chief Minister Revanth Reddy has formulated plans to establish two to four logistics parks or warehouses in every Mandal under the management of these women's groups. The government is setting up "Mahila Shakti Super Bazaars"—modeled after corporate retail chains—to sell milled rice and other products. These facilities are being built in urban areas on leased land provided at subsidized rates to enable them to compete with private supermarkets. This initiative will effectively put an end to the brokerage system involving private millers, vigilance loopholes, and fraud related to Custom Milled Rice (CMR) arrears. As part of the goal to economically empower approximately one crore women in the state, the profits generated from this milling activity will be transferred directly into the accounts of rural women.



# ముఖ్య ప్రభుత్వ శాఖల్లో అవినీతి చీడ



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండే మున్సిపల్ (పురపాలక), రెవెన్యూ (భూపరిపాలన), సివిల్ సప్లైస్ (పౌరసరఫరాలు), రిజిస్ట్రేషన్ల శాఖలలో అవినీతి వేళ్లూనుకుపో యింది. తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (తెలంగాణ ఏసీబీ) నివేదికల ప్రకారం, రాష్ట్రంలో నమోదవుతున్న మొత్తం అవినీతి కేసులలో సింహభాగం ఈ శాఖల అధికారులపైనే ఉంటున్నా యి. 2025 బడ్జెట్ మరియు 2026 నాటి అధికారిక గణాంకాల ఆధారంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ ఖజానాకు జరుగుతున్న నష్టం తీవ్రంగా వుంటున్నాయి. తెలంగాణ ఏసీబీ నివేదికల ప్రకారం, రాష్ట్రంలో అవినీతి నిరోధక చర్యలు భారీగా పెరిగాయి. 2025 సంవ త్సరంలో అత్యధికంగా 199 అవినీతి కేసులు నమోదు కాగా,273 మంది అధికారులను ఏసీబీ అరెస్ట్ చేసింది. అవినీతిలో రెవెన్యూశాఖ ప్రథమ స్థానంలో కొనసాగుతోంది. కేవలం ఒకే ఏడాదిలో 45 మందికి పైగా రెవెన్యూ అధికారులు (అడిషనల్ కలెక్టర్లు, తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు) లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. అవినీతిలో రెండో స్థానం మున్సిపల్? శాఖది. మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లతో కలిపి ఏడాదికి సగటున 24 నుండి 50 మంది వరకు అధికారులు ఏసీబీ వలకు చిక్కుతున్నారు.లంచాల వ్యవహారంలో రిజిస్ట్రేషన్ల శాఖ టాప్ 3లో నిలిచింది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే సబ్-రిజిస్ట్రార్లపై 52 అవినీతి కేసులు నమోదయ్యా యి. ఈ నాలుగు కీలక శాఖల్లో అవినీతి కారణంగా సామాన్య ప్రజలు మానసిక, ఆర్థిక వేధింపులకు గురవుతున్నారు. రైతులు, సామాన్యులు తమ భూములను ఆన్‌లైన్ (మ్యుటేషన్) చేసుకోవాలన్నా, వారసత్వ మార్పిడి చేయాలన్నా రెవెన్యూ అధికారులు లక్షల్లో లంచాలు డిమాండ్ చేస్తున్నారు. షామీర్‌పేట తహశీల్దార్ ఒకరు రూ.10 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడటం, నిజామాబాద్ మున్సిపల్ రెవెన్యూ అధికారి వద్ద రూ.6 కోట్ల అక్రమాస్తులు దొరకడం ఇందుకు ఉదాహరణ. లంచం ఇవ్వని పక్షంలో ఫైళ్లను ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. ఇళ్ల నిర్మాణ అనుమతులు లేఅవుట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న సామాన్యులను మున్సిపల్ అధికారులు తీవ్రంగా వేధిస్తున్నారు. ఉదాహరణకు, జగిత్యాల మున్సిపల్ ఆఫీస్‌లో ఏసీబీ జరిపిన తనిఖీల్లో వేలాది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను లంచాల కోసం కావాలనే పెండింగ్‌లో ఉంచినట్లు తేలింది. అలాగే, మున్సిపల్ నిధుల దుర్వినియోగం వల్ల మౌలిక వసతులు దెబ్బతింటు న్నాయి. పౌరసరఫరాలశాఖ అధికారుల అవినీతి కారణంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం(పీడీఎస్) పక్కదారి పడుతోంది. మిల్లు యజమానులతో కొందరు అధికారులు కుమ్మక్కై రేషన్‌బియ్యాన్ని, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్‌లో పీడీఎస్ లారీలను వదిలేసేందుకు సివిల్ సప్లైస్ మేనేజర్ ?75,000 లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడ్డారు.ప్రజలు తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రిజిస్ట్రార్? ఆఫీసులకు వెళ్తే, అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు, దళారుల ద్వారా లంచాలు ఇస్తేనే పని జరుగుతోంది. వరంగల్, సరూర్‌నగర్ వంటి ప్రాంతాల్లో సబ్-రిజిస్ట్రార్లు ?10 లక్షల నుండి ?15 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేసిన ఉదాహరణలు ఉన్నాయి. ఏసీబీ దాడుల్లో వందలాది పూర్తి అయిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సామాన్యులకు ఇవ్వకుండా లంచం కోసం ఆఫీసుల్లోనే తొక్కిపెట్టినట్లు గుర్తించారు.

## అవినీతికి అడ్డదారులు

రిజిస్ట్రేషన్ల శాఖలో భూముల మార్కెట్ విలువను తగ్గించి చూపడం, స్టాంపు డ్యూటీ ఎగవేతకు సహకరించడం వంటి పనులకు ఒక్కో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారుల ద్వారా నెలకు లక్షల రూపాయల ప్రభుత్వ ఆదాయం పక్కదారి పడుతోంది. వరంగల్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో కేవలం ఇద్దరు అధికారులకు ఏకంగా ?42 లక్షలకు పైగా ముడుపులు చెల్లించినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది.ప్రభుత్వ ధాన్యం మిల్లింగ్ అక్రమాలు, రేషన్ బియ్యం స్మగ్లింగ్ వంటివి పౌరసరఫరాలశాఖలో సర్వసాధారణమయ్యాయి. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ తనిఖీల్లో రైస్ మిల్లర్ల అవినీతి కారణంగా కేవలం మూడు వారాల వ్యవధిలోనే రూ.327.14 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం అక్రమాలు బయటపడ్డాయి. రికవరీ చర్యల్లో భాగంగా ప్రభుత్వం మిల్లులు నుండి రూ.715 కోట్లు రాబట్టాల్సి వచ్చింది.ఆస్తి పన్నుల తప్పుడు లెక్కింపు, కమర్షియల్ భవనాలకు తక్కువపన్ను వేయడం మున్సిపల్? శాఖలో జరుగుతున్న అవినీతికి కారణం. మున్సిపాలిటీల్లో లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, ట్యాక్స్ అసెస్‌మెంట్‌లో మోసాలకు పాల్పడటం వల్ల మున్సిపల్ కార్పొరేషన్లకు కోట్ల రూపాయల ఆదాయ నష్టం వాటిల్లుతోం ది. వివిధ మార్గాల్లో అవినీతికి పాల్పడటం వల్ల లంచగొండి అధికార్ల వద్ద ఆదాయానికి మించినఆస్తులు పోగవుతున్నాయి. ఏసీబీ కేవలం 15 మంది భారీ అక్రమార్కుల ఇళ్లపై దాడి చేయగా.. ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్ము రూ.96.13 కోట్ల విలువైన అక్రమాస్తుల రూపంలో బయటపడింది. ఒక్క మాజీ హెచ్ఎండీఏ డైరెక్టర్ వద్దే రూ.250 కోట్ల విలువైన ఆస్తులు దొరకడం గమనార్హం.

## సమాంతర రెవెన్యూ వ్యవస్థ

రెవెన్యూ ఆఫీసుల్లో నేరుగా అధికారి లంచం అడిగితే దొరికిపోతామనే భయంతో, ఒక వ్యవస్థీకృతనెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారు. దీనినే "సమాంతర రెవెన్యూ వ్యవస్థ" అని పిలుస్తున్నారు. ప్రభుత్వ జీతం లేకుండా, కేవలం తహశీల్దార్ లేదా సబ్-రిజిస్ట్రార్ సొంత ఖర్చులతో పెట్టుకునేఅనధికారిక కంప్యూటర్ ఆపరేటర్లు / ప్రైవేట్ సిబ్బంది ప్రతి ఆఫీసులోనూ ఉంటారు. కంప్యూటర్‌లాగిన్ పాస్‌వర్డ్‌లు వీరి చేతుల్లోనే ఉంటాయి. రైతుల నుండి లంచాలు వసూలు చేయడం, ఫైళ్లను ఆన్‌లైన్ చేయడం వీరి ప్రధాన బాధ్యత. వీఆర్ఓ వ్యవస్థ రద్దు తర్వాత, తహశీల్దార్లు మరియునాయబ్ తహశీల్దార్ల డిజిటల్ సంతకం అత్యంత శక్తివంతమైనదిగా మారింది. లంచం ముట్టిందే ఈ డిజిటల్ కీని ఉపయోగించి ఆన్‌లైన్ అప్రూవల్ చేయరు.ఒక్కో పనికి అనధికారికంగా ఒ క్కో రేటు ఫిక్స్ అయి ఉంటుంది.కొత్త పాస్‌బుక్ జారీ లేదా మ్యుటేషన్ ఎకరాకు రూ.20,000 నుండి రూ.1,00,000 వరకు.భూమి రకం మార్పిడి భూమి విలువను బట్టి 2% నుండి 5% వరకు ముడుపులు.కోర్టు స్టే ఆర్డర్లు లేదా వివాదాస్పద భూముల క్లియరెన్స్ కు లక్షల రూపాయల్లో డీలింగ్స్ నడుస్తున్నాయి. భూమి జీవనాధారంగా బతికే రైతులకు రెవెన్యూ అవినీతి ఒక శా పంగా మారింది. లంచాలకు ఆశపడి అధికారులు రాత్రికి రాత్రే రికార్డులను మార్చేస్తున్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న నిజమైన రైతుల పేరును తొలగించి, లంచం ఇచ్చిన భూస్వాములు లేదా రియల్టర్ల పేర్లను ఆన్‌లైన్ రికార్డుల్లో ఎక్కించడం వల్ల పేద రైతులు రోడ్డున పడుతున్నారు.ఆన్‌లైన్ రికార్డుల్లో తప్పులు సరిదిద్దడానికి, భూమి విస్తీర్ణం తక్కువగా పడితే దాన్ని సవరించడానికి సామాన్యులు కలెక్టరేట్లు, ఆర్డీఓ ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ధరణి లేదా కొత్త భూ రికార్డుల పోర్టల్‌లో గ్రీవెన్స్ పెట్టుకున్నా, లంచం ఇవ్వనిదే ఆ ఫైలు కదలడం లేదు. రికార్డుల్లో పేరు తప్పుగా ఉండటం లేదా మ్యుటేషన్ కాకపోవడం వల్ల రైతులకు రైతు భరోసా, పంట నష్టపరిహారం, మరియు ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ సాయం అందడం లేదు.అ త్యవసర పరిస్థితుల్లో లేదా పంట పెట్టుబడి కోసం బ్యాంకుల్లో లోన్ తీసుకోవాలన్నా డిజిటల్ పాస్‌బుక్ తప్పనిసరి. రెవెన్యూ అధికారులు దాన్ని పెండింగ్‌లో పెట్టడం వల్ల రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లి అప్పులపాలు అవుతున్నారు.తమ సొంత భూమిని దక్కించుకోవడానికి ఆఫీసుల చుట్టూ తిరగలేక, లంచాలు ఇచ్చుకోలేక, కొందరు రైతులు తహశీల్దార్ ఆఫీసుల ముందే ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన ఉదాహరణలు తెలంగాణలో అనేకం ఉన్నాయి. తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (తెలంగాణ ఏసీబీ) ప్రతి ఏటా అరెస్ట్ చేస్తున్న వారిలో 40 శాతానికి పైగా కేవలం రెవెన్యూ అధికారులే ఉంటున్నారు. ఒకప్పుడు కేవలం వీఆర్ఓలు లంచాలు తీసుకునేవారు. కానీ ఇటీవల ఏసీబీ దాడుల్లో అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహశీల్దార్లు కోట్లలో లంచాలు తీసు కుంటూ, ఇళ్లలో కిలోల కొద్దీ బంగారం, వందల కోట్ల అక్రమాస్తులతో పట్టుబడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భూ సమస్యల దరఖాస్తులు కేవలం "లంచాల డిమాండ్" కారణంగానే క్లియర్ కాకుండా పెండింగ్‌లో పడి ఉన్నట్లు వివిధ విజిలెన్స్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.సామాన్య రైతుకు చట్టంపై, ప్రభుత్వంపై నమ్మకం పోవడానికి రెవెన్యూ శాఖలో సాగుతున్న ఈ దందాయే ప్రధాన కారణం అవుతోంది.

## ధరణి/భూరికార్డుల వ్యవస్థలో లోపాలు

తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణ కోసం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ మరియు దాని తదుపరి సంస్కరణ అయిన భూ భారతి వ్యవస్థలోని సాంకేతిక, పరిపాలనా లోపాలు అవినీతికి పెద్ద అడ్డాగా మారాయి. పారదర్శకత పేరుతో వచ్చిన ఈ డిజిటల్ వ్యవస్థల్లోని లోపాలను ఆసరాగా చేసుకుని కొందరు ఉన్నతాధికారులు, దళారులు సమాంతర అవినీతి సామ్రాజ్యాన్ని నడిపించారు. ప్రభుత్వ విచారణలు, ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికల ప్రకారం ధరణి పోర్టల్ సిస్టమ్ ఆర్కిటెక్చర్‌లో ఉన్న భద్రతా లోపాల కారణంగా కొందరు వ్యక్తులు వ్యవస్థలోకి అక్రమంగా చొరబడ్డారు. స్థానికతహశీల్దార్లకు తెలియకుండానే, పైస్థాయిలో ఉన్న "రహస్య బ్యాక్‌డోర్ లాగిన్ల" ద్వారా రాత్రికి రా త్రే భూముల యాజమాన్య హక్కులను మార్చేశారు.నిజమైన రైతులకు ఆన్‌లైన్ రికార్డు మారినట్లుతెలియదు. వారు తమ భూమి వేరేవాళ్ల పేరు మీదకు వెళ్లినట్లు తెలుసుకుని ఆఫీసుల చుట్టూ తిరిగినప్పుడు, దాన్ని మళ్లీ సరిచేయడానికి అధికారులు లక్షల్లో లంచాలు డిమాండ్ చేశారు.ధరణి వ్యవస్థలోని అతిపెద్ద లోపం.. విస్తారమైన ప్రైవేట్ పట్టా భూములను తప్పుడు సర్వే నంబర్ల కారణంగా ప్రభుత్వ లేదా నిషేధిత జాబితాలోకి చేర్చడం. తాతల నాటి నుండి సాగు చేసుకుం టున్న భూమి ఒక్కసారిగా నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో రైతులు ఆందోళన చెందారు. ఆ జాబితా నుండి భూమిని తొలగించే అధికారం (అప్పీల్ మెకానిజం) కేవలం జిల్లా కలెక్టర్ లేదా ఉన్నతాధికారులకే ఉంది.దీనిని ఆసరాగా చేసుకుని కలెక్టరేట్లలోని కొందరు అధికారులు, దళారు లు ఆ భూమిని నిషేధిత జాబితా నుండి తీసేందుకు ఎకరాకు ఇంత అని రేట్లు ఫిక్స్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు.పోర్టల్ వెబ్‌సైట్‌లలో ఉన్న సాంకేతిక లోపాలను (లూప్‌హోల్స్) ఉ పయోగించు కుని ఘరానా మోసాలకు పాల్పడ్డారు. జనవరి 2026 లో బయటపడిన ఒక ప్రధాన స్కామ్‌లో పోలీసులు 15 మందిని అరెస్ట్ చేశారు.వీరు వెబ్‌సైట్‌లోని "ఇన్‌స్పెక్ట్...ఎడిట్...అప్లికేషన్" ఆప్షన్‌ను వాడి ప్రభుత్వం నిర్ణయించిన అసలు రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ ఫీజు చలానా మొత్తాన్ని కంప్యూటర్ స్క్రీన్‌పై తక్కువ చేసి చూపించేవారు. రైతుల నుండి పూర్తి డబ్బులు వసూలు చేసి, ప్రభుత్వానికి మాత్రం తక్కువ కట్టి మిగిలిన మొత్తాన్ని దళారులు, అధికారులు పంచుకున్నారు. దీనివల్ల కేవలం రెండు జిల్లాల్లోనే ?3.95 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది.పాత రెవె న్యూ వ్యవస్థలో భూ వివాదాలు వస్తే ఎంఆర్ఓ, ఆర్డీఓ కోర్టులలో అప్పీల్ చేసుకునే అవకాశం ఉండేది. కానీ ధరణి వచ్చాక ఆ అధికారాలను తీసేశారు. పోర్టల్‌లో డేటా తప్పుగా పడితే దా న్ని సవరించేందుకు సామాన్యుడికి తక్షణ న్యాయం దొరికే మార్గం లేకపోయింది. ఈ "వాక్యూ మ్" (జవాబుదారీతనం లేని పరిస్థితి) ని అధికారులు క్యాష్ చేసుకున్నారు. ఫైల్ ముందడుగు పడాలంటే లంచం ఇవ్వాల్సిందే అనే పరిస్థితిని కల్పించారు.ధరణి అప్లికేషన్ ప్రక్రియ క్లిష్టంగా ఉండటంతో రైతులు పూర్తిస్థాయిలో ప్రైవేట్ ఇంటర్నెట్ సెంటర్లు లేదా మీసేవ కేంద్రాలపై ఆధారపడాల్సి వచ్చింది.పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ వంటి ప్రాంతాల్లో ధరణి పోర్టల్ ఆపరేటర్లు, దళారులు రైతుల వద్ద నుండి డాక్యుమెంట్లు అప్రూవ్ చేయించడానికి నేరుగా లంచాలు తీసుకుం టూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.డిజిటలైజేషన్ అనేది మంచిదే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో సరైన భూ సర్వే చేయకుండా, పాత తప్పుల రికార్డులను అలాగే ఆన్‌లైన్ చేయడం మరియు సాఫ్ట్‌వేర్ భద్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల సామాన్య రైతులకు శాపంగా, అవినీతిపరులకు వరంగా మారింది.

## మున్సిపల్ శాఖ

తెలంగాణలో రెవెన్యూ శాఖ తర్వాత మున్సిపల్ (పురపాలక) శాఖ అవినీతిలో రెండో స్థానంలో నిలిచింది. పట్టణీకరణ, రియల్ ఎస్టేట్ రంగం విపరీతంగా పెరగడాన్ని ఆసరాగా చేసుకుని, మున్సిపల్ అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రజలను నిలువునా దోచుకుంటున్నా రు. తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (తెలంగాణ ఏసీబీ) నివేదికల ప్రకారం వివరాలీవిధంగావున్నాయి. మున్సిపల్ ఆఫీసులలో అడుగుపెట్టిన ప్రతి సామాన్యుడిని, బిల్డర్‌ను టార్గెట్ చేస్తూ వివిధ రూపాల్లో వసూళ్లు సాగుతున్నాయి. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలన్నా, బిల్డర్లు అపార్ట్‌మెంట్లు వేయాలన్నా టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి. ఆన్‌లైన్ సిస్టమ్ (టీఎస్ బీ పాస్) ఉన్నప్పటికీ, సైట్ ఇన్‌స్పెక్షన్‌కు వచ్చే అధికారులు నిబంధనల పేరుతో వంకలు పెట్టి గ జానికి ఇంత అని రేటు ఫిక్స్ చేసి లంచాలు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ వేగవంతం చేయాలని ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అధికారులు లంచాలు ఇస్తేనే ఫైళ్లను ముందుకు కదుపుతున్నారు. జగిత్యాల, నల్గొండ, వరంగల్ మున్సిపాలిటీల్లో వేలాది ఫైళ్లను కేవలం ముడుపుల కోసమే పెండింగ్‌లో ఉంచినట్లు ఏసీబీ తనిఖీల్లో తేలింది. కమర్షియల్ భవనాలకు, పెద్ద పెద్ద మాల్స్‌కు తక్కువ ఆస్తి పన్ను వేసేందుకు అధికారులు భారీగా లంచాలు తీసుకుంటారు. దీనివల్ల అధికారుల జేబులు నిండుతుండగా, మున్సిపాలిటీలకు రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. మున్సిపాలిటీల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల ప నులు చేసే కాంట్రాక్టరల నుండి కమిషన్లు (కనీసం 10% నుండి 20%) వసూలు చేస్తారు. లంచం ఇస్తేనే పనుల బిల్లులు పాస్ అవుతాయి. మున్సిపల్ శాఖలోని అవినీతి తిమింగలాలు ఏసీబీకి దొరికిన కొన్ని ప్రధాన సంఘటనల వివరాలీవిధంగా వున్నాయి. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక కమర్షియల్ భవన నిర్మాణ అనుమతి కోసం టౌన్ ప్లానింగ్ అధికారి (ఏసీబీ) మరియు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ కలిసి ?5 లక్షల లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తదనంతర సోదాల్లో సదరు అధికారి వద్ద కోట్ల విలువైన బినామీ ఆస్తులు దొరికాయి. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధి లోకి వచ్చే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్? ఎండీఏ) మాజీ డైరెక్టర్ శివబాలకఅష్ణ కేసు రాష్ట్రంలోనే అతిపెద్ద అవినీతి కేసుగా నిలిచింది. ఈయన ఇళ్లపై జరిగిన దాడుల్లో రూ.250 కోట్ల పైగా మార్కెట్ విలువ గల వందలాది ఎకరాల భూములు, ప్లాట్లు, కి లోల కొద్దీ బంగారం, లగ్జరీ వాచీలు లభ్యమయ్యాయి. లేఅవుట్ పర్మిషన్ల కోసం ఈయన ఒక సమాంతర సామ్రాజ్యాన్ని నడిపినట్లు ఏసీబీ తేల్చింది. గడచిన రెండేళ్లలో దాదాపు 12 మందికి పైగా మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్లు చిన్న చిన్న పనుల కోసం (కౌన్సిల్ తీర్మానాలు, టెండర్ల అ ప్రూవల్స్) లంచాలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. కాంట్రాక్టర్ల నుండి అధికారులు భారీగా పర్సంటేజీలు తీసుకోవడం వల్ల, వారు నాణ్యత లేని రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. ఫలితంగా స్వల్ప వర్షాలకే పట్టణాలు నరకప్రాయంగా మారుతున్నాయి.సామాన్య మధ్యతరగతి ప్రజలు జీవిత కాల సంపాదనతో ఇల్లు కట్టుకుందామనుకుంటే, మున్సిపల్ ఆఫీసుల చుట్టూ తిరగలేక, అడిగి నంత లంచం ఇచ్చుకోలేక అప్పులపాలవుతున్నారు.లంచాలు తీసుకుని చెరువుల శిఖం భూములు, నాలాలను ఆక్రమించి కట్టిన భవనాలకు అధికారులు పర్మిషన్లు ఇవ్వడం వల్ల వర్షాకాలంలో నగరాలు ముంపునకు గురవుతున్నాయి.మున్సిపల్ శాఖలో సాగుతున్న ఈ అవినీతి బాగోతం పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయడమే కాకుండా, పారదర్శకత అనే ప్రభుత్వ నినాదాన్ని అపహాస్యం చేస్తోంది.

## హైడ్రా కూల్చివేస్తున్నా...పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు

తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ప్రస్తుతం నెలకొన్న అతిపెద్ద వైరు ధ్యం ఇదే. ఒకవైపు అక్రమ నిర్మాణాలు, చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతూ కూల్చివేతలు చేపడుతుంటే, మరోవైపు మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి కారణం గా కొత్త అక్రమ నిర్మాణాలకు అనుమతులు లభిస్తూనే ఉన్నాయి.ప్రభుత్వ వ్యవస్థలోనే ఒక విభా గం తప్పులను సరిదిద్దడానికి ప్రయత్నిస్తుంటే, ఇంకొక విభాగం లంచాలకు ఆశపడి అదే తప్పులను పునరావఅతం చేస్తూ సమాంతర దందాను నడిపిస్తోంది. ఈ రెండు విరుద్ధ పరిస్థితుల వెనుకఉన్న అసలు బాగోతం ఈవిధంగా వుంది. హైదరాబాద్‌ను వరదల నుండి రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దించింది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు, నాలాలు, మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కట్టిన పెద్ద పెద్ద కట్టడాలు, విల్లాలు, కమర్షియల్ బిల్డింగులను హైడ్రా నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తోంది. ఈ చర్యలతో సామాన్య ప్రజల్లో,బిల్డర్లలో అక్రమ నిర్మాణాల పట్ల ఒక రకమైన భయం మొదలైందన్న మాట నిజం. హైడ్రా ఇంతతీవ్రంగా పనిచేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న మున్సిపల్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమ పంథా మార్చుకోలేదు. ఆన్‌లైన్‌లో తక్షణ అనుమతులు ఇచ్చే టీఎస్-బీపాస్ సిస్టమ్‌లోని లూప్‌హోల్స్‌ను అధికారులు క్యాష్ చేసుకుంటున్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ (స్వీయ ధఅవీకరణ) ద్వారా అనుమతి పొందిన భవనాలను 15 రోజుల్లోగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్రమాలు ఉంటే నోటీసులు ఇవ్వాలి. కానీ, అధికారులు లంచాలు తీసుకుని ఆ తనిఖీలను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. చెరువుల పరివాహక ప్రాంతాలు, బఫర్ జోన్లలో కూడా భూమి రకాన్ని మార్చేసి, పాత రికార్డులను సఅష్టించి, భారీగా లంచాలు తీసుకుని కొత్త నిర్మాణాలకు అనుమతి పత్రాలు జారీ చేస్తున్నారు.ఈ రెండు వ్యవస్థల మధ్య నలిగిపోతున్నది, నష్టపోతున్నది ముక్కా మునకలా సామాన్య మధ్యతరగతి ప్రజలే.ఒక సామాన్యుడు ఇల్లు లేదా ఫ్లాట్ కొనేటప్పుడు దానికి మున్సిపల్ కార్పొరేషన్ లేదా హెచ్ఎండీఏ అనుమతి ఉందో లేదో చూస్తాడు. అధికారులు లంచం తీసుకుని ఇచ్చిన "అధికారిక పర్మిషన్" పేపర్లను చూసి, బ్యాంకులు కూ డా లోన్లు ఇస్తాయి. ప్రజలు తమ జీవితకాల సంపాదనను దానికి తగలేస్తారు. ఇల్లు కట్టడం పూర్తయ్యాక లేదా కొనుగోలు చేశాక, అది చెరువు శిఖం భూమి అనో, నాలా ఆక్రమణ అనో హై డ్రా వచ్చి కూల్చేస్తుంది. ఇక్కడ తప్పు చేసిన అధికారికి ఏమీ కావడం లేదు కానీ, లంచాలు ఇ వ్వని, చట్టాన్ని నమ్మిన సామాన్యుడు రోడ్డున పడుతున్నాడు. ప్రభుత్వానికి ఎదురవుతున్న సవాళ్లు హైడ్రా చీఫ్ స్వయంగా స్పందిస్తూ, అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితాను తయారు చేస్తున్నట్లు, వారిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అయినప్పటికీ, టౌన్ ప్లానింగ్ విభాగంలో సిండికేట్‌గా మారిన అవినీతి నెట్‌వర్క్ ఇంకా యాక్టివ్‌గానే ఉంది. లంచం రేట్లు పెంచి మరీ దొడ్డిదారి అనుమతుల దందాను కొనసాగిస్తున్నారు.తప్పు చేసిన అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోనంత కాలం, ఒకవైపు కూల్చివేతలు.. మరోవైపు అక్రమ అనుమతుల కొత్త నిర్మాణాలు అనే ఈ విషవలయం సాగుతూనే ఉంటుంది.

## రిజిస్ట్రేషన్ల శాఖ

తెలంగాణలో రిజిస్ట్రేషన్ల శాఖ (నమోదు మరియు ముద్రల శాఖ) అవినీతికి మరో పెద్ద కేంద్రంగా మారింది. ప్రజలు తమ జీవితకాల సంపాదనతో కొనుగోలు చేసే ఇళ్లు, ప్లాట్లు, వ్యవసాయ భూములను చట్టబద్ధం చేసుకోవడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లినప్పుడు దళారులు, అధికారుల చేతిలో తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (తెలం గాణ ఏసీబీ) నివేదికల ప్రకారం, ఈ శాఖలో అవినీతి ఏ విధంగా ఒక వ్యవస్థీకఅత నెట్‌వర్క్‌లా సాగుతుందో, దానివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు మరియు ప్రభుత్వానికి జరుగుతున్న న ష్టం వివరాలీవవిధంగా వున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖలో లంచాల వసూళ్లు నేరుగా కాకుండా, ఒకపక్కా ప్రణాళిక ప్రకారం సాగుతాయి. ప్రతి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు వెనుక కొందరు అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ ఏజెంట్లు (దళారులు) ఉంటారు.ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువను బట్టి (సాధారణంగా డాక్యుమెంట్ విలువలో 1% నుండి 3% వరకు) లంచం రేటు నిర్ణయిస్తారు. ఈలంచం సొమ్మును డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముందే వసూలు చేసి, సాయంత్రానికి సబ్-రిజి స్ట్రార్లకు, ఇతర సిబ్బందికి వాటాల రూపంలో పంపిణీ చేస్తారు. ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానాన్ని తెచ్చినప్పటికీ, డాక్యుమెంట్లలో చిన్న చిన్న తప్పులు ఉ న్నాయంటూ అధికారులు వంకలు పెడతారు. లంచం ఇస్తే ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా ఐదు నిమిషాల్లో రిజి స్ట్రేషన్ పూర్తి చేస్తారు. ఇటీవల వెలుగుచూసిన సంచలనాత్మక కేసులు (గణాంకాలతో)ఈ శాఖ పై ఏసీబీ నిరంతరం దాడులు చేస్తూనే ఉన్నా, లంచాల దందా మాత్రం ఆగడం లేదు. వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల్లో లంచాల వ్యవస్థ ఎలా పనిచేస్తుందో స్పష్టమైంది. ఇద్దరు ప్రైవేట్ దళారుల వద్ద ఏకంగా ?42 లక్షల నగదు దొరి కింది. సబ్-రిజిస్ట్రార్ల కోసం ప్రజల నుండి వసూలు చేసిన లంచం సొమ్ము అది అని ఏసీబీ ని ర్ధారించి, అధికారులను అరెస్ట్ చేసింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని సబ్-రిజిస్ట్రార్ ఆఫీ సుల్లో కంప్యూటర్ ఆపరేటర్ల డ్రాయర్లలో, ఆఫీస్ ఫైళ్ల మధ్యలో లక్షలాది రూపాయల అనధికారికనగదును ఏసీబీ రికవరీ చేసింది. రిజిస్ట్రేషన్ పూర్తయిన ఒరిజినల్ పత్రాలను సామాన్యులకు ఇ వ్వకుండా, లంచాల కోసం ఆఫీసుల్లోనే తొక్కిపెట్టినట్లు గుర్తించారు. కొందరు రియల్టర్లు, బిల్డర్ల తో సబ్-రిజిస్ట్రార్లు కుమ్మక్కవుతారు. కమర్షియల్ లేదా భారీ విలువైన భూములను తక్కువ మా ర్కెట్ విలువ ఉన్నట్లు చూపిస్తూ డాక్యుమెంట్లు తయారు చేస్తారు. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు రూపంలో కోట్ల రూపాయల ఆదాయం పక్కదారి పడుతోంది. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న స్థలాలను నిషేధిత జాబితా నుండి తాత్కాలికంగా తొలగించి లేదా రికార్డులు మార్చి రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. దీనికోసం ఒక్కో డాక్యుమెంట్‌కు ?5 లక్షల నుండి ?20 లక్షల వరకు లంచాలు మారుతున్నాయి. లంచం ఇవ్వని పక్షంలో సాఫ్ట్‌వేర్ సర్వర్ డౌన్ అని, లింక్ డాక్యుమెంట్లు సరిగా లేవని సామాన్యులను వారాల తరబడి తిప్పుకుంటారు. లంచాలకు ఆశపడి ఒకే ఆస్తిని ఇద్దరు ముగ్గురికి రిజిస్ట్రేషన్ చేసిన ఉదాహరణలు ఉన్నాయి. దీనివల్ల సామాన్య కొనుగోలుదారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వ స్తోంది.సామాన్యుడి ఆస్తి హక్కును భద్రపరిచే ఈ కీలక శాఖ, అధికారుల స్వార్థం వల్ల అవినీతి ఊబిలో కూరుకుపోయింది.

## పౌరసరఫరాలశాఖ

తెలంగాణలో పౌరసరఫరాల శాఖ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఉద్దేశించిన అత్యంత కీలకమైన విభాగం. అయితే, కొందరు ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మరియు రైస్ మిల్లర్ల అవినీతి సిండికేట్ కారణంగా ఈ శాఖ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది.తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం మరియు తెలంగాణ ఏసీబీ నివేదికల ప్రకారం, పౌరసరఫరాల శాఖలో అవినీతి కేవలం ఒక కార్యాలయానికే పరిమితం కాకుండా, కొనుగోలు కేంద్రాల నుండి పేదల రేషన్ షాపుల వరకు ఒక సరళీకఅత నెట్‌వర్క్‌లా సాగుతున్నది. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అనేది ఈ శాఖలో జరిగే అతిపెద్ద స్కామ్. ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ (బియ్యంగా మార్చడం) కోసం రైస్ మిల్లర్లకు ఇస్తుంది. మిల్లర్లు ఆ ధాన్యంలో సగ భాగాన్ని బహిరంగ మార్కెట్లో ఎక్కువ రేటుకు అమ్ముకుని, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం కో టాను ఇవ్వకుండా ఎగ్గొడతారు. దీనికోసం పౌరసరఫరాల అధికారులు కోట్ల రూపాయల లంచాలు తీసుకుని మిల్లర్లకు సహకరిస్తారు. పేదలకు ?1 కే ఇస్తున్న రేషన్ బియ్యాన్ని డీలర్లు, దళారులు కలిసి నల్లబజారుకు తరలిస్తున్నారు. ఈ బియ్యాన్ని పొరుగు రాష్ట్రాలకు లేదా పౌల్ట్రీ ఫీడ్, తవుడు మిల్లులకు తరలించి కోట్లు సంపాదిస్తున్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకునేటప్పుడు తూకంలో మోసాలు (తరుగు పేరుతో క్వింటాలుకు 3 నుండి 5 కిలోల కోత) చేస్తారు. గిట్టుబాటు ధర దక్కాలన్నా, డబ్బులు త్వరగా బ్యాంకు ఖాతాల్లో పడాలన్నా ఐ కేపీ కేంద్రాల నిర్వాహకులకు, అధికారులకు మామూళ్లు ఇచ్చుకోవాల్సిందే. ఇటీవలి కాలంలో విజిలెన్స్ మరియు ఏసీబీ జరిపిన దాడుల్లో కళ్లు చెదిరే నిజాలు బయటపడ్డాయి. తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా వందలాది రైస్ మిల్లులపై జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.327.14 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం అక్రమాలు బయటపడ్డాయి. అధికా రులు, మిల్లర్లు కుమ్మక్కై రికార్డుల్లో ధాన్యం ఉన్నట్లు చూపిస్తూ, క్షేత్రస్థాయిలో దాన్ని మాయం చేశారు. ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకుని దాదాపు ?715 కోట్ల రికవరీ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో రేషన్ బియ్యం లారీలను అక్రమంగా వదిలేసేందుకు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఏకంగా ?75,000 లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. ఇలాంటి సంఘటనలు ప్రతి జిల్లాలోనూ సర్వసాధారణంగా మారాయి. లంచాలకు అలవాటు పడిన అధికారులు మిల్లర్లు ఇచ్చే పాత, పుచ్చిపోయిన, నూకల శాతాన్ని ఎక్కువగా ఉన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేయడానికి అనుమతిస్తారు. దీనివల్ల రేషన్ లబ్ధిదారులు అనారోగ్యం పాలవుతున్నారు. అర్హులైన పేద కుటుంబాలు కొత్త రేషన్ కార్డు కోసం లేదా కార్డులో పేర్లు చేర్చడానికి దరఖాస్తు చేసుకుంటే అధికారులు నెలల తరబడి తిప్పుకుంటారు. మీసేవ కేంద్రాలు, దళారుల ద్వారా లంచం ఇస్తేనే కార్డులు మంజూరవుతాయి.కొనుగోలు కేంద్రాల్లో కష్టపడి పండించిన ధాన్యాన్ని "తేమ శాతం" ఎక్కువ ఉందనే సాకుతో రోజుల తరబడి ఎండలో వేచి ఉండేలా చేస్తారు. వర్షాలు వస్తే ఆ ధాన్యం తడిసిపోయి రైతులు మరింత నష్ట పోతారు. ఈ ఇబ్బందుల భరించలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం పేద ప్రజల సబ్సిడీ కోసం వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ఈ శాఖకు కేటాయిస్తోంది. కానీ, అధికారుల అవినీతి వల్ల ఈ సబ్సిడీ సొమ్ము అర్హులకు చేరకుండా దళారుల పాలవుతోంది. ఒకవైపు ధాన్యం సేకరణ ఖర్చులు, మరోవైపు సీఎంఆర్ రికవరీ కాకపోవడం వల్ల ప్రభుత్వ పౌరసరఫరాల సంస్థ వేల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకుపోయింది.

## సీఎంఆర్ అక్రమాలపై ఆడిట్

గత పదేళ్లలో (2014 నుండి) జరిగిన సుమారు రూ.13,000 కోట్ల విలువైన సీఎంఆర్ అక్రమాలను వెలికితీసేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్త ఆడిట్‌ను ప్రారంభించింది. నిబంధనలు ఉల్లంఘించిన మిల్లర్లపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ దాడులు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 72 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా, 32 మందిని అరెస్ట్ చేశారు. కొందరు డిఫాల్టర్లపై పీడీ యాక్ట్ కూడా ప్రయోగించారు. బకాయిలు ఉన్న మిల్లర్లకు (ఉ దాహరణకు ఉమ్మడి మెదక్ జిల్లాలో రూ.140 కోట్లు, పెద్దపల్లిలో రజూ.238 కోట్లు) ప్రభుత్వం అక్టోబర్ 2026 చివరి వరకు ఆఖరి గడువు ఇస్తూ ఫ్రెస్ నోటీసులు జారీ చేసింది. ఆ లోపు చెల్లించకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించింది.డిఫాల్ట్ మిల్లర్ల మిల్లుల్లో భౌతిక తనిఖీల కోసం ప్రత్యేక కమాండోలతో కూడిన టాస్క్ ఫోర్స్ బఅందాలను రంగంలోకి దించారు. కొన్ని జిల్లాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు, ఆకస్మిక దాడులు మరియు పెనాల్టీలను నిరసిస్తూ తెలంగాణ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెప్టెంబర్ 9 నుండి నిరసనలు ప్రారంభించి, ఆ తర్వాత నిరవధిక మిల్లుల మూసివేత (సమ్మె) కు పిలుపునిచ్చింది. ఆకస్మిక విజిలెన్స్ దాడులను వెంటనే ఆపాలని, ఖరీఫ్ మరియు రబీ సీజన్ల ధాన్యానికి వేర్వేరు సైంటిఫిక్ టెస్టింగ్ ప్రమాణాలు ఉంచాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, మరియు పాత పెనాల్టీలను రద్దు చేయాలని 13 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు.మంత్రివర్గ ఉపసంఘంతో చర్చలు (సెప్టెంబర్ 18-19, 2026)సమ్మె కారణంగా రాబోయే కొత్త పంట (ధాన్యం) కొనుగోళ్లకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశం తో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. సెప్టెంబర్ 18న అసెంబ్లీ ప్రాంగణంలో మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతఅత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం మిల్లర్ల ప్రతినిధులతో సుదీర్ఘం గా సమావేశమైంది. "మిల్లర్లను ప్రభుత్వం ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా చూస్తుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని రక్షిస్తూనే, మిల్లర్లపై అనవసర భారం పడకుండా టెండర్ ధరలు, స్టాక్ వ్యత్యాసాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమ్మెను విరమిం చి ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై తుది నిర్ణయం తీసు కోవడానికి మరో 4-5 రోజుల్లో (సెప్టెంబర్ చివరి వారంలో) మరోసారి సమావేశం జరగనుంది.ప్రస్తుతానికి ప్రభుత్వం కఠినంగా ఉంటూనే, మిల్లర్ల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు మధ్యేమార్గం వెతుకుతోంది.

## ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళిక

రైస్ మిల్లర్ల సీఎంఆర్ అవినీతి, సమ్మెలు మరియు బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని తెలంగాణ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన ప్రత్యామ్నాయ వ్యూహాన్ని సిద్ధం చేసింది. మిల్లర్లపై ఆధారపడటాన్ని తగ్గించి, మహిళా స్వయం సహాయక సంఘాలకు ధాన్యం సేకరణతో పాటు నిల్వ, ఆధునిక రైస్ మిల్లుల నిర్వహణ బాధ్యతలను కూడా అప్పగించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. మిల్లర్ల సిండికేట్‌ను బద్దలు కొట్టడానికి ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సొంతంగా మిల్లింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. మహిళల నేతఅ త్వంలో సరికొత్త రైస్ మిల్లులు మరియు గిడ్డంగుల నిర్మాణాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా వంద ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఇందిరా మహిళా శక్తి పాలసీ కింద మహిళా సంఘాలు ఆధునిక రైస్ మిల్లులను స్థాపించడానికి ప్రభుత్వం రాయితీలతో కూడిన రుణాలు, భూమి, మరి యు మౌలిక వసతులను సమకూరుస్తుంది.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల ప్రకటనల ప్రకారం, మొదటగా ఖమ్మం జిల్లా (నేలకొండపల్లి మండ లం) మరియు నల్గొండ జిల్లాల్లో ఈ ఎస్?హెచ్?జీ-రన్ రైస్ మిల్లులను పైలట్ ప్రాజెక్టులుగా ప్రారంభించనున్నారు. ధాన్యం కొనుగోలు నుండి నేరుగా మార్కెటింగ్ వరకుకొత్త ప్రణాళిక ప్ర కారం, ఐకేపీ కేంద్రాల ద్వారా మహిళలే ధాన్యాన్ని సేకరిస్తారు. ఆ ధాన్యాన్ని ప్రైవేట్ మిల్లర్లకు ఇవ్వకుండా నేరుగా మహిళా సంఘాల మిల్లులకే తరలిస్తారు. మిల్లింగ్ చేసిన నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు, పౌరసరఫరాల శాఖకు మరియు బహిరంగ మార్కెట్‌కు నేరుగా మహిళా సంఘాల ద్వారానే సరఫరా చేస్తారు. దీనివల్ల ప్రతి గింజకూ జవాబుదారీతనం ఉం టుంది. రైస్ మిల్లర్లు "జాగ్రత్తగా దాచడానికి మా దగ్గర స్థలం లేదు" అని చెప్పే సాకులను క్లియర్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్టోరేజ్ ప్లాన్ తెచ్చింది.రాబోయే రోజుల్లో 5 లక్షల నుండి పదిలక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఆధునిక శాస్త్రీయ ధాన్యపు నిల్వ కేంద్రాలను మహిళా సంఘాల భాగస్వామ్యంతో నిర్మించనున్నారు. ప్రతి మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 2 నుండి 4 లాజిస్టిక్ పార్కులు లేదా గోదాములను ఏర్పాటు చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు. మహిళా సంఘాలు మిల్లింగ్ చేసిన బియ్యం మరియు ఇతర వస్తువులను విక్రయించడానికి కార్పొరేట్ శైలిలో "మహిళా శక్తి సూపర్ బజార్ల"ను ప్రభుత్వం నెలకొల్పుతోంది. ప్రైవేట్ సూపర్ మార్కెట్లకు పోటీగా పట్టణ ప్రాంతాల్లో రాయితీ ధరలపై లీజుకు స్థ లాలు ఇచ్చి వీటిని నిర్మిస్తున్నారు. ప్రైవేట్ మిల్లర్ల దళారీ వ్యవస్థ, విజిలెన్స్ లూప్‌హోల్స్ మరియు సీఎంఆర్ బకాయిల మోసాలకు పూర్తిగా బ్రేక్ పడుతుంది. రాష్ట్రంలో సుమారు కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంలో భాగంగా,
ఈ మిల్లింగ్ లాభాలన్నీ నేరుగా గ్రామీణ మహిళల ఖాతాల్లోకే వెళ్తాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్..

# అసలు ఏం మారబోతోంది?




- రూ.2 వేల వరకు చెల్లింపులకు ఎలాంటి ఎండీఆర్ లేదు
- వ్యక్తి నుంచి వ్యక్తికి పంపే నగదుపైనా రుసుము ఉండదు
- నిర్దిష్ట వ్యాపార చెల్లింపులకే 0.4 శాతం ప్రతిపాదన
- రూ.75 వేల తర్వాత గరిష్ఠంగా రూ.300కే పరిమితం
- సాధారణ యూపీఐ వినియోగంపై సార్వత్రిక రుసుము కాదు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించబోతున్నారన్న చర్చల నేపథ్యంలో వినియోగదారుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. యూపీఐ ద్వారా డబ్బులు పంపితే ఇకపై అదనపు రుసుము చెల్లించాలా? రూ.2 వేలకుపైగా చేసే ప్రతి చెల్లింపుకూ ఫీజు పడుతుందా? వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే లావాదేవీలపైనా ఛార్జీ ఉంటుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ప్రతిపాదిత విధానం ప్రకారం అన్ని యూపీఐ లావాదేవీలపైనా ఈ రుసుము ఉండదు. ప్రధానంగా నిర్దిష్ట మర్చంట్ చెల్లింపులకే ఎండీఆర్ వర్తించేలా ప్రతిపాదనలు ఉన్నాయి.

### వ్యక్తిగత బదిలీలకు వర్తించదు

వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే యూపీఐ లావాదేవీలు (పీ2పీ) ఎండీఆర్ పరిధిలోకి రావు. అంటే ఒక వ్యక్తి మరో వ్యక్తికి రూ.5 వేలు, రూ.50 వేలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని యూపీఐ ద్వారా పంపినా ఈ ఎండీఆర్ వర్తించదు.

### రూ.2 వేల వరకు ఎండీఆర్ లేదు

ప్రతిపాదిత విధానంలో రూ.2 వేల వరకు విలువ కలిగిన మర్చంట్ చెల్లింపులకు ఎండీఆర్ ఉండదు. ఇప్పటికే జీరో ఎండీఆర్ పరిధిలో ఉన్న లావాదేవీలు కూడా కొనసాగుతాయి. దీంతో సుమారు 96 శాతం పీ2ఎం లావాదేవీలపై ఈ మార్పు ప్రభావం ఉండదని వివరాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు దుకాణంలో రూ.1,500 విలువైన వస్తువులు కొనుగోలు చేసి యూపీఐ ద్వారా చెల్లిస్తే ఎండీఆర్ వర్తించదు. అదే నిర్దిష్ట కేటగిరీలో రూ.5,000 చెల్లిస్తే 0.4 శాతం ప్రకారం రూ.20, రూ.10 వేల చెల్లింపుపై రూ.40, రూ.3 వేల చెల్లింపుపై రూ.12 ఎండీఆర్ అవుతుంది.

### వినియోగదారుడి నుంచి నేరుగా వసూలు కాదు

ఎండీఆర్‌ను వినియోగదారుడిపై నేరుగా విధించే లావాదేవీ రుసుముగా భావించకూడదు. ఇది మర్చంట్ చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన చార్జీ. సాధారణంగా వినియోగదారుడి ఖాతా నుంచి అదనంగా ఆ మొత్తాన్ని వసూలు చేయకుండా, వ్యాపారికి అందాల్సిన చెల్లింపు మొత్తంలో నుంచి చెల్లింపుల వ్యవస్థలోని సంబంధిత భాగస్వాములకు పంపిణీ చేసే విధానం ఉంటుంది. అంటే రూ.10 వేల వస్తువును కొనుగోలు చేసి యూపీఐ ద్వారా చెల్లించినప్పుడు వినియోగదారుడి ఖాతా నుంచి రూ.10,040 వసూలు చేయడమే ఎండీఆర్ విధానం కాదు.

### రూ.75 వేల తర్వాత రూ.300కే పరిమితం

ఎండీఆర్ మొత్తం నిరంతరం పెరగకుండా గరిష్ఠ పరిమితిని కూడా ప్రతిపాదించారు. రూ.75 వేల లావాదేవీకి 0.4 శాతం ప్రకారం రూ.300 అవుతుంది. ఆపై ఎంత పెద్ద మొత్తంలో లావాదేవీ జరిగినా ఎండీఆర్ రూ.300కు మించకుండా పరిమితి ఉంటుంది.

### కొన్ని రంగాలకు ప్రత్యేక రుసుము

అన్ని రంగాలకూ ఒకే రేటు ఉండదు. రైల్వేలు, టెలికాం, బీమా, ఇంధనం, వ్యవసాయ ఇన్‌పుట్స్ వంటి నిర్దిష్ట రంగాల్లో రూ.2 వేలకుపైగా జరిగే లావాదేవీలకు 0.4 శాతానికి బదులుగా రూ.5 ఫ్లాట్ ఎండీఆర్ విధించే ప్రతిపాదన ఉంది.
మ్యూచువల్ ఫండ్స్, సెక్యూరిటీస్, స్టాక్ బ్రోకర్లు, డీలర్లకు సంబంధించిన నిర్దిష్ట చెల్లింపులకు 0.02 శాతం ఎండీఆర్, గరిష్ఠంగా రూ.300 వరకు ఉండే విధానం కూడా ప్రతిపాదిత వివరాల్లో ఉంది.

### చిన్న వ్యాపారులకు జీరో ఎండీఆర్ కొనసాగింపు

చిన్న వ్యాపారులు, తక్కువ మొత్తాల డిజిటల్ చెల్లింపులు చేసే వర్గాలపై ప్రభావాన్ని తగ్గించేలా జీరో ఎండీఆర్ విధానంలోని కొన్ని నిబంధనలు కొనసాగనున్నాయి. నిర్దిష్ట పీ2పీఎం కేటగిరీలో నెలకు రూ.1 లక్ష వరకు యూపీఐ క్యూఆర్ ద్వారా స్వీకరించే చిన్న వ్యాపారులకు జీరో ఎండీఆర్ కొనసాగుతుంది.

### సగటు లావాదేవీ విలువ రూ.577

ప్రస్తుతం యూపీఐ ద్వారా జరిగే పీ2ఎం లావాదేవీల సగటు విలువ సుమారు రూ.577గా ఉంది. ఇది ప్రతిపాదిత రూ.2 వేల పరిమితి కంటే చాలా తక్కువ. దీంతో రోజువారీ సాధారణ యూపీఐ చెల్లింపుల్లో ఎక్కువ భాగం ఎండీఆర్ పరిధికి బయటే ఉండే అవకాశం ఉంది.

### యూపీఐ నిర్వహణకు ప్రోత్సాహకాలు

తక్కువ విలువ కలిగిన యూపీఐ పీ2ఎం లావాదేవీల కోసం 2025 మార్చిలో రూ.1,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీరో ఎండీఆర్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను కొనసాగించేందుకు ప్రభుత్వ మద్దతు అవసరమవుతున్న అంశాన్ని ఇది సూచిస్తోంది. యూపీఐ వినియోగం దేశవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, ఇతర భాగస్వాముల వ్యవస్థ నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరులపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో నిర్దిష్ట మర్చంట్ లావాదేవీలకు ఎండీఆర్ విధించే ప్రతిపాదన తెరపైకి వచ్చింది.

### సామాన్యుడికి ఏమిటి ప్రభావం?

మొత్తంగా చూస్తే ప్రతిపాదిత మార్పును అన్ని యూపీఐ చెల్లింపులపై కొత్త రుసుముగా చూడాల్సిన అవసరం లేదు. వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే బదిలీలు ఎండీఆర్ పరిధిలోకి రావు. రూ.2 వేల వరకు జరిగే మర్చంట్ చెల్లింపులకు కూడా ఎండీఆర్ ఉండదు. ఇప్పటికే జీరో ఎండీఆర్
పరిధిలో ఉన్న అనేక లావాదేవీలు కొనసాగుతాయి.
అయితే రూ.2 వేలకుపైగా జరిగే కొన్ని నిర్దిష్ట మర్చంట్ చెల్లింపులకు 0.4 శాతం ఎండీఆర్ వర్తించే అవకాశం ఉంది. ఇది వ్యాపారి చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన చార్జీగా ఉంటుంది. అందువల్ల ఒక వ్యక్తి మరో వ్యక్తికి రూ.5 వేలు లేదా రూ.50 వేలు యూపీఐ ద్వారా పంపినప్పుడు ఎండీఆర్ ఉండదు. అదే మొత్తాన్ని వ్యాపారికి చెల్లించినప్పుడు మాత్రం ఆ లావాదేవీ ఏ కేటగిరీలోకి వస్తుందనే దానిపై ఎండీఆర్ వర్తింపు ఆధారపడి ఉంటుంది. సారాంశంగా.. యూపీఐ వినియోగంపై సార్వత్రిక రుసుము కాదు. నిర్దిష్ట మర్చంట్ లావాదేవీలకు మాత్రమే ఎండీఆర్ విధించే ప్రతిపాదన ఇది.

# దివ్యాంగులకు తప్పని తిప్పలు

## యూడిఐడి ప్రక్రియలో తీవ్ర జాప్యం

- నెలలు గడుస్తున్నా అందని మెడికల్ బోర్డు స్లాట్లు
- అధికారుల సమన్వయ లోపంతో ఇబ్బందులు పడుతున్న బాధితులు




ములుగు జిల్లా, నేటిధాత్రి:
దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశిష్ట వైకల్య గుర్తింపు కార్డు (యూడిఐడి) విధానం క్షేత్రస్థాయిలో దివ్యాంగులకు ఇబ్బందులు కలిగిస్తోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా మెడికల్ బోర్డు స్లాట్లు కేటాయించకపోవడంతో పలువురు దివ్యాంగులు ఆసుపత్రులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కదలని దరఖాస్తులు.. కనిపించని తేదీలు

గతంలో ఉన్న సదరం ధ్రువీకరణ ప్రక్రియకు బదులుగా యూడిఐడి కార్డు ప్రాధాన్యం పెరగడంతో గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ములుగు జిల్లాకు చెందిన బండారి పాపయ్య వంటి పలువురు దరఖాస్తుదారులు నెలల క్రితమే అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, మెడికల్ అసెస్‌మెంట్ తేదీ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని చెబుతున్నారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోదం, మెడికల్ బోర్డు తేదీల కేటాయింపులో జాప్యం జరుగుతోందని బాధితులు పేర్కొంటున్నారు. దీంతో తమ దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవడానికి పలుమార్లు సంబంధిత కార్యాలయాలు, ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు.

### అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

యూడిఐడి దరఖాస్తుల సమస్యలపై సంబంధిత అధికారులను సంప్రదిస్తున్నప్పటికీ స్పష్టమైన సమాచారం లభించడం లేదని కొందరు బాధితులు చెబుతున్నారు. పోర్టల్‌లో అప్‌డేట్ కోసం ఎదురుచూడాల్సి వస్తోందని అధికారులు చెబుతున్నారని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అంధులు, తీవ్ర వైకల్యం కలిగిన వారు దరఖాస్తు ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బాధితులు అంటున్నారు. యూడిఐడి ప్రక్రియ పూర్తికాకపోవడంతో సంబంధిత సంక్షేమ పథకాలు, సౌకర్యాలను పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

### ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలి

యూడిఐడి దరఖాస్తుల ప్రక్రియలో నెలకొన్న జాప్యాన్ని తొలగించేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దివ్యాంగులు కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మెడికల్ బోర్డు స్లాట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాల వారీగా ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఆసుపత్రుల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తుల స్థితిపై స్పష్టమైన సమాచారం అందించాలని కోరుతున్నారు. దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# అధ్వాన రహదారులు..ఆగని ప్రయాణికుల కష్టాలు

- వర్షం పడితే మరింత దారుణంగా మారుతున్న రహదారి పరిస్థితి
- ప్రయాణికులు,వాహనదారుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు



కొండా లక్ష్మణబాపూజీ విగ్రహం వద్ద ఏర్పడిన గుంతలు



హనుమాన్ కమాన్ సమీపంలో ఏర్పడిన గుంతలు

పరకాల,నేటిధాత్రి
పరకాల పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు అధ్వానంగా మారి గుంతలమయంగా ఉండటంతో ప్రయాణికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పరకాల బస్సు డిపో సర్కిల్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు,ఆటో డ్రైవర్లు,బస్సు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.అదేవిధంగా శ్రీ భక్తాంజనేయ స్వామి కమాన్ వద్ద రైస్ మిల్ పక్కన ఉన్న ప్రధాన రహదారి పరిస్థితి సైతం అధ్వానంగా మారింది.రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా దేవాలయానికి వెళ్లే భక్తులు,ప్రయాణికులతో పాటు గురుకుల పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు నిత్యం అవస్థలు పడుతున్నారు.కమాన్ నుంచి పులిగిల్ల వరకు పలుచోట్ల రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడటంతో రాకపోకలు కష్టతరంగా మారాయి.రహదారి దుస్థితి కారణంగా పరకాల నుంచి వరికోలు,నార్లాపూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రజా రవాణా బస్సులు సైతం ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తున్నట్లు వాహనదారులు చెబుతున్నారు.దీంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు.రహదారి సక్రమంగా లేకపోవడంతో సమయానికి గమ్యస్థానాలకు చేరుకోవడం కూడా ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు.వర్షం కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రహదారి మొత్తం బురదమయంగా మారుతోంది.నీటితో నిండిన గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉండటంతో వర్షం సమయంలో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.గుంతల్లో నిలిచిన వర్షపు నీరు బయటకు వెళ్లేలా అధికారులు కనీస చర్యలు కూడా చేపట్టడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రహదారి దుస్థితిపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని వాహనదారులు వాపోతున్నారు. రహదారిపై గుంతలు ఏర్పడి చాలా కాలం గడుస్తున్నా తాత్కాలికంగా గుంతలను పూడ్చే చర్యలు కూడా చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు,వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.కమాన్ నుంచి పులిగిల్ల వరకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించి గుంతలను పూడ్చడంతో పాటు నాణ్యమైన శాశ్వత మరమ్మతులు చేపట్టాలని,వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన మురుగునీటి పారుదల చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రామకృష్ణకు ఎమ్మెల్సీగా

# అవకాశం కల్పించాలి

- మాదిగ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు.. పేదల డాక్టర్‌గా సేవలు
- కాంగ్రెస్ గెలుపునకు గత ఎన్నికల్లో కృషి..విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సేవలు
- అవకాశం ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం: మాదాసి సురేష్



హనుమకొండ, నేటిధాత్రి:
మాదిగ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని విద్యావంతుల వేదిక కన్వీనర్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి డాక్టర్ రామకృష్ణ ఎంతో కృషి చేశారని తెలిపారు.

### పేదలకు ఉచిత వైద్యం

రామకృష్ణ ఆసుపత్రి ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని మాదాసి సురేష్ తెలిపారు. కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్) ద్వారా ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

### అవకాశం ఇస్తే గెలిపిస్తాం

మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి వంటిదని సురేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని, లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవిని కేటాయించాలని కోరారు.
కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్, దళిత సంఘాల నాయకులు మోరే ఐలయ్య, పోలేపాక రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నోలో కొత్తగా ‘బ్యాచిలర్ ఆఫ్ రూరల్ స్టడీస్’

## ఉన్నత విద్యకు వేగవంతమైన మార్గం.. ఏడాది మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు




వరంగల్, నేటిధాత్రి:
ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జూలై--2026 ప్రవేశాల నుంచి ‘బ్యాచిలర్ ఆఫ్ రూరల్ స్టడీస్ (బీఎఫ్ఆర్ఎస్)’ పేరుతో కొత్త నాలుగేళ్ల డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సమాజాభివృద్ధి, గ్రామీణ పాలన, జీవనోపాధులు, సుస్థిర అభివృద్ధి తదితర రంగాలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడం ఈ ప్రోగ్రామ్ ప్రధాన లక్ష్యమని ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ డా. రాజు బొల్లా, లాల్‌బహదూర్ కళాశాల ఇగ్నో అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఎస్.వి. రమణారెడ్డి తెలిపారు.

### నాలుగేళ్ల డిగ్రీతో ఏడాది మాస్టర్స్..

దేశంలో తొలిసారిగా ఒక సంవత్సరం మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను కూడా ఇగ్నో ప్రారంభించిందని వారు తెలిపారు. నాలుగేళ్ల డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఆర్థికశాస్త్రం, చరిత్ర, సామాజికశాస్త్రం, రాజనీతిశాస్త్రం, జర్నలిజం, హిందీ, ఇంగ్లిష్, ఉర్దూ, సంస్కృతం, వాణిజ్యం తదితర విభాగాల్లో ఏడాది మాస్టర్స్ ప్రోగ్రామ్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

### ఇంటర్ అర్హతతో బీఎఫ్ఆర్ఎస్‌లో ప్రవేశం

ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత ఉన్న అభ్యర్థులు నాలుగేళ్ల బీఎఫ్ఆర్ఎస్ ప్రోగ్రామ్‌లో చేరవచ్చని ప్రోగ్రామ్ ఆర్డినేటర్ డా. కె. శ్రవణ్ కుమార్ తెలిపారు. ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంటుందని చెప్పారు. జాతీయ విద్యా విధానం--2020కు అనుగుణంగా రూపొందించిన ఈ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన విద్యార్థులు భవిష్యత్తులో ఏడాది మాస్టర్స్ డిగ్రీలో చేరడంతో పాటు నేరుగా పీహెచ్‌డీ ప్రవేశాలకు కూడా అర్హత పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

### ఈ నెల 30లోపు దరఖాస్తు

ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోపు ఇగ్నో ప్రవేశాల పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. పూర్తి వివరాల కోసం ఇగ్నో అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

## వినయ్‌భాస్కర్‌పై దాడి..

# నివేదిక ఆధారంగా కేసు

- మెడికో-లీగల్ నివేదికను పరిగణనలోకి తీసుకోవాలి
- నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి: వినోద్‌కుమార్



వరంగల్, నేటిధాత్రి:
మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌పై జరిగినట్లు పేర్కొంటున్న దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కోరారు. వైద్య పరీక్షల నివేదికతో పాటు మెడికో-లీగల్ నివేదికను పరిగణనలోకి తీసుకుని కేసు నమోదు చేయాలని సూచించారు.
ఘటనకు సంబంధించిన ప్రత్యక్ష సాక్షులు, వీడియోలు, ఇతర ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.
ప్రజాప్రతినిధులపై దాడులు జరిగాయనే ఆరోపణలను నిర్లక్ష్యం చేయకుండా, ఫిర్యాదు, వైద్య నివేదికలు, ఇతర ఆధారాల ఆధారంగా చట్టపరమైన ప్రక్రియను కొనసాగించాలని వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని కోరారు.

# విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపల్‌ను తొలగించాలి

- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతిపై స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆరోపణలు
- విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శ.. చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు




హన్మకొండ, నేటిధాత్రి:
కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతిని పదవి నుంచి తొలగించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు సమస్యల పరిష్కారం కోసం ప్రిన్సిపల్‌ను కలిసినప్పుడు.. తాను మహిళా ప్రిన్సిపల్‌నంటూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.

### సమయపాలన పాటించడం లేదని ఆరోపణ

ప్రభుత్వ ఉత్తర్వులపై విద్యార్థులకు ఉన్న అవగాహన కూడా ఏఆర్, ప్రిన్సిపల్‌కు లేదని సాయికుమార్ విమర్శించారు. ప్రిన్సిపల్ సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా కళాశాలకు వస్తున్నారని ఆరోపించారు. వృత్తిపర, అవృత్తిపర కోర్సుల మధ్య తేడా తెలియకుండా.. విద్యార్థులకు ఉపకార వేతనాలు రావని చెబుతూ భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు.

### విద్యార్థులకు న్యాయం చేయాలి

ప్రొఫెసర్లు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులకు కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకోకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సాయికుమార్ ఆరోపించారు. ప్రిన్సిపల్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు శివకుమార్, రాజ్‌కుమార్, అభిలాష్, నాగరాజు, బంటి, సుఖేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ గణనాథునికి 51 రకాల నైవేద్యాలు



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గణనాథుడు భక్తుల నుంచి విశేష పూజలు అందుకుంటున్నాడు.ఆదర్శనగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణనాథునికి 51 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



**ఏర్పాట్లు వేగవంతం చేయాలి..**

**నూతన ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ...**

**పరకాల, నేటిధాత్రి:** పరకాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.మంగళవారం పరకాలలోని నూతన ఏరియా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి,వివిధ విభాగాల్లో కల్పించిన మౌలిక వసతులు,ఏర్పాట్లను పరిశీలించారు.ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆయా విభాగాలను సందర్శించిన కలెక్టర్ వాటి వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ,సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రౌండ్ ఫ్లోర్‌లో రేడియాలజీ విభాగం,లేబర్ రూములు,బ్లడ్ బ్యాంక్,ఎమర్జెన్సీ,క్యాజువాలిటీ



విభాగాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.మొదటి అంతస్తులో ఓపీ బ్లాక్,సూపరింటెండెంట్ కార్యాలయం,పరిపాలనా విభాగంతో పాటు నియోనాటల్ కేర్ యూనిట్,ఐసోలేషన్ వార్డులు,ఐసీటీసీ,క్లినికల్ సేవలకు సంబంధించిన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రెండో అంతస్తులో పీడియాట్రిక్, ప్రసవానంతర,గర్భిణీల,ఆర్థోపెడిక్,ఈఎన్‌టీ,ఆప్తాల్మాలజీ,జనరల్ మెడిసిన్ విభాగాలకు సంబంధించిన వార్డులతో పాటు పురుషులు,మహిళలకు ప్రత్యేక వార్డులు,పేయింగ్ రూములు,పాథాలజీ విభాగానికి సంబంధించిన గదులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.మూడో అంతస్తులో ఆపరేషన్ థియేటర్లు,ఐసీయూ,జనరల్ సర్జరీకి సంబంధించిన పురుషులు,మహిళల వార్డులను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ నూతన ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.పాత ఆసుపత్రి నుంచి నూతన భవనంలోకి అన్ని విభాగాలను తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆసుపత్రిలో విద్యుత్ పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు ఆక్సిజన్ పైప్‌లైన్ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ పవన్,టీజీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నందు పటేల్,పరకాల ఆర్డీవో డి.ఎస్.వెంకన్న,తహసీల్దార్ విజయలక్ష్మి,ఆసుపత్రి వైద్యులు బాలకృష్ణ,సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యాత్రికులకు రాత్రివేళ అల్పాహారం



**అఖిల భారత పద్మశాలి అన్న సత్రంలో సేవా కార్యక్రమం ప్రారంభం...**

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్టలోని అఖిల భారత పద్మశాలి అన్న సత్రంలో బస చేసే యాత్రికుల సౌకర్యార్థం రాత్రి వేళ అల్పాహారం అందించే కార్యక్రమాన్ని సత్రం అధ్యక్షులు శ్రీ కత్తుల సుదర్శన్ మంగళవారం ప్రారంభించారు.యాత్రికులకు రాత్రి సమయంలో ఇబ్బందులు కలగకుండా అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సత్రం నిర్వాహకులు తెలిపారు. సత్రంలో బస చేసే యాత్రికులకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్రం కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ దికొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, కోశాధికారి బడుగు మల్లేష్, కార్యవర్గ సభ్యులు కోడూరి నరసింహ రాజు, గంజి సూర్యనారాయణ, అంకం నరసింహ, బొమ్మ సూర్యనారాయణ, గుజ్జ నిర్మల, కైరంకొండ మధుసూదన్, మిర్యాల లక్ష్మి, గుజ్జు బలరాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వర్ణ పతకాలు,ఉపకార వేతనాల ప్రదానం



**పరకాల, నేటిధాత్రి:** వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా,పరకాల ఆర్యవైశ్య వాసవీ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు,పేద విద్యార్థులకు ఉపకార వేతనాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా



చిన్నారులకు ప్రశ్నోత్తర పోటీలు,ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం పదో తరగతి,ఇంటర్మీడియట్,డిగ్రీలో అత్యధిక మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలు, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 20 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు.


ఈ సందర్భంగా ఆర్యవైశ్య వాసవీ సంఘం గౌరవ అధ్యక్షులు డా.నాగబండి విద్యాసాగర్ మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను వివరించారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి, పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సంఘం అధ్యక్షులు ఎల్లంకి భిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులకు గురువులుగా విద్యాబోధన చేస్తూనే వారి భవిష్యత్తు,విజయానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్యవైశ్య వాసవీ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.కుల,మత భేదాలు లేకుండా అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ పురస్కారాలు,ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులకు అందజేస్తున్న పురస్కారాలు వారిలో ఎంతో స్ఫూర్తిని నింపుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్,ప్రస్తుత పరకాల మండల ఎరువులు,పురుగుమందుల,విత్తనాల వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గండ్రి వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య వాసవీ సంఘం ప్రధాన కార్యదర్శి అకినెపెల్లి విద్యాసాగర్,కోశాధికారి కటకం రాజు,విద్యా నిధి సమన్వయకర్త సూర్యదేవర శ్రావణ్,జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి శ్రీరామ్ రవీందర్,కృష్ణమూర్తి,ఎ.రమేష్,జి. శ్రీనాథ్,ఎస్.సదానందం,ఆర్యవైశ్య వాసవీ సంఘం కార్యవర్గ సభ్యులు ఎర్రం జగదీశ్వర్,పాత రఘు,పులుమాటి కిరణ్ మహిళలు,విద్యార్థులు,తల్లిదండ్రులు,కళాశాల అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీనియర్ కళాకారుడు వట్టికూటి వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం



**కోదాడ, నేటిధాత్రి:** స్థానిక కళాకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా మంజూరు చేసిన గుర్తింపు కార్డులను (ఐడి కార్డులను) కోదాడ మండలం గణపవరం (గ్రామంలో) ఘనంగా పంపిణీ చేశారు. శ్రీ వరవర రంగనాయక నాట్య కళా మండలికి చెందిన 76 మంది స్థానిక కళాకారులకు కార్డులను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి సీనియర్ కళాకారుడు వట్టికూటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించి కళాకారులకు ఐడి కార్డులు అందేలా ముఖ్య పాత్ర పోషించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ గుర్తింపు కార్డులు కళాకారుల సంక్షేమానికి వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కళాకారుల గుర్తింపు కార్డుల మంజూరు కోసం నిరంతరం శ్రమించి ముఖ్య పాత్ర పోషించిన సీనియర్ కళాకారులు వట్టికూటి వెంకటేశ్వర్లును స్థానిక సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు కళాకారులు ఘనంగా అభినందించారు. ఆయన సేవలను కొనియాడుతూ శాలువా కప్పి మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, నాట్యమండలి సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ మామిడి ఐలయ్య ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలోని శాఖ 1 వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ (గ్రామ ప్రధాన కార్యదర్శి) మామిడి ఐలయ్య గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గణపతి వేడుకల్లో పాల్గొన్నారు.గ్రామంలోని పోచమ్మ గుడి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మామిడి మంజుల-ఐలయ్య కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పెద్ది శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఉప్పుల రజిత రాజు, భాషబోయిన మౌనిక రాజు,బరిగెల స్వప్న మాజీ వార్డు సభ్యులు ముప్పుల రాజు, మండల పార్టీ నాయకులు,కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి వాంకడోతు రాజన్న నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు సముద్రాల లక్ష్మణమూర్తి, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీశైలం,సుభద్ర కుమారస్వామి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పర్లపల్లి ఎస్పీ విద్యాలయంలో ఘనంగా మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం:

**విద్యార్థులలో స్నేహభావం పెంపొందించడమే లక్ష్యం : ప్రధానోపాధ్యాయులు మోరే రవీందర్ రెడ్డి**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పార్లపల్లి గ్రామంలోని ఎస్పీ విద్యాలయంలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, గ్రామ ప్రజలకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులంతా వరుస క్రమంలో కూర్చొని భక్తిశ్రద్ధలతో భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల మోరే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో స్నేహభావం, సమానత్వ భావం, సేవా భావం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు ఇలాంటి సంస్కారవంతమైన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అన్నదానం మహా దానమని, అందరూ కలిసి ఒకేచోట భోజనం చేయడం వల్ల పిల్లల్లో కుల, మత భేదాలు లేకుండా ఐక్యత పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.


## వరంగల్ విమానాశ్రయానికి చందుపట్ల జంగారెడ్డి పేరు పెట్టాలి

**చరిత్ర సృష్టించిన బీజేపీ నేతకు నివాళిగా పేరు పెట్టాలని డిమాండ్ – మొగుళ్లపల్లి బీజేపీ మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి....**



**మొగులపల్లి, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా మామునూర్ లో ఏర్పాటవుతున్న విమానాశ్రయానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ, బీజేపీ అగ్రనేత చందుపట్ల జంగారెడ్డి పేరు పెట్టాలని మొగుళ్లపల్లి మండల బీజేపీ అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ కేవలం రెండు ఎంపీ స్థానాలను మాత్రమే గెలిచిన తరుణంలో, అందులో ఒక స్థానం తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే గెలవడం, ఆ ఘనత చందుపట్ల జంగారెడ్డి గారిది కావడం చరిత్రలో విశేషమని కొనియాడారు. పార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను భుజాన మోసి, హనుమకొండ పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి వరంగల్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి అని అన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల విషయంలో కానీ, అభివృద్ధి విషయంలో కానీ ఎక్కడా వెనకాడకుండా వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతంగా పూర్తి చేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వరంగల్ ఎయిర్ పోర్ట్ కు అన్ని అనుమతులు, నిధులు మంజూరు చేసి శరవేగంగా పనులు జరిపిస్తోందని, త్వరలోనే విమానాశ్రయం ప్రజలకు అందుబాటులోకి రానుందని ఆయన అన్నారు. కాబట్టి బీజేపీ పార్టీకి పునాది వేసిన, పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన చందుపట్ల జంగారెడ్డి గారి పేరును మామునూర్ విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయనకు సముచిత గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, ఇది ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరి కోరిక అని మోరే వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యాదగిరిగుట్ట కొండపై కారు ఢీకొని యాచకురాలు మృతి



**యాదాద్రి, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ కొండపై విషాదకర ఘటన చోటుచేసుకుంది. కొండపై కొన్ని సంవత్సరాలుగా యాచకురాలిగా జీవిస్తున్న ఈశ్వరమ్మ అనే మహిళను కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. TS 32F 1999 నంబర్ గల కారు డ్రైవర్ అజాగ్రత్తగా, వేగంగా వాహనం నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. కొండపైకి వచ్చిన అనంతరం సాధారణంగా వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశంలో కాకుండా శివాలయం సమీపం వరకు కారు వెళ్లి పార్క్ చేయడంపై భక్తులు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. శివాలయం వరకు వాహనం వెళ్లేందుకు అనుమతి ఎవరు ఇచ్చారనే అంశంపై అధికారులు ఆరా తీస్తున్నారు. కారు శివాలయం వరకు వెళ్లకపోయి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మృతురాలిని యాదగిరిగుట్టకు చెందిన ఈశ్వరమ్మగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా, ఆలయ కొండపై యాచకురాలు మృతి చెందడంతో ఆలయ అధికారులు దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఆలయ సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం తిరిగి భక్తులకు దర్శనాలను పునరుద్ధరించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు, ఆలయ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నారు.

## సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 2027 మొబైల్ ఫోన్ల రికవరీ

**77 ఫోన్లను గుర్తించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్,ఐపీఎస్. చేతులమీదిగా బాధితులకు అందజేత.**

**జిల్లా ఎస్పీ డా. శబరీష్. ఐపీఎస్.**



**మహబూబాబాద్, నేటిధాత్రి:** పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గుర్తించి రికవరీ చేయడంలో మహబూబాబాద్ జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సి ఈ ఐ ఆర్,( సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు జిల్లా పరిధిలో 2,027 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో తాజాగా చేపట్టిన ప్రత్యేక చర్యల్లో 77 మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను ఈరోజు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ చేతులమీదిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అందుబాటులోకి వచ్చే సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తూ, వివిధ ప్రాంతాల్లో వినియోగంలో ఉన్న పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తిస్తున్నామని అన్నారు. ఈ ప్రక్రియలో మహబూబాబాద్ డీఎస్పీ, సి సి ఎస్ ఇన్‌స్పెక్టర్ హతీరామ్, ఐటీ సెల్ ఎస్ఐ జి.వి. కృష్ణారెడ్డి, పీసీ సుమన్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సి ఈ ఐ ఆర్ ఆపరేటర్లు కీలక పాత్ర పోషించారని అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్‌కు సంబంధించిన ఐ ఎం ఈ ఐ నంబర్, మొబైల్ నంబర్ తదితర వివరాలను పోలీసులకు అందించాలని తెలిపారు. సి.పి.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేయడంతో పాటు, అందుబాటులో ఉన్న సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి ఫోన్‌ను గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.



**సిఈఐఆర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి...**

ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించి( సి ఈ ఐ ఆర్) సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు. ప్రజల ఆస్తి పరిరక్షణలో భాగంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేసేందుకు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఎస్పీ తెలిపారు.

## భగత్ సింగ్ యూత్ వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**యాదాద్రి న్యూగుండ్లపల్లి, నేటిధాత్రి:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా న్యూగుండ్లపల్లిలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ యూత్ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, స్థానికంగా చేపడుతున్న కార్యక్రమాలపై యూత్ సభ్యులతో ఎమ్మెల్సీ సత్యం మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, ఎండి ఇమ్రాన్, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, కల్లేపల్లి మహేందర్, పేరబోయిన బంగారు, గాదెగని మాణిక్యం, భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడు శెట్టి నరసింహ, కార్యదర్శి సంగి అరవింద్, ముక్కెర్ల పెంటయ్య, పల్లెపాటి ఆంజనేయులు, పాకలపాటి రాజు, ఆనంతుల నరసింహ, పేరబోయిన స్వామి, సత్యనారాయణ, కంబాల నరసింహ, ఆకుల బాలు, బండారపు మణి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోదాడ పెద్దచెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన ఎస్పి నరసింహ

**శోభాయాత్రలో యువత సంయమనంపాటించాలి– డీజేలు,బాణసంచాకు అనుమతి లేదు.**

**అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనాలు ప్రశాంతంగా పూర్తిచేయాలి...**

**నిమజ్జన కార్యక్రమానికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు....**

**జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్...**



**కోదాడ, నేటిధాత్రి:** బుధవారం నిర్వహించనున్న గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ఎస్పీకె. నరసింహ ఐపీఎస్ మంగళవారం కోదాడ పట్టణంలోని పెద్దచెరువు వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కేంద్రం వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, విగ్రహాలు వచ్చే మార్గాలు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, విద్యుత్ మరియు లైటింగ్ ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాలు వచ్చే, తిరిగి వెళ్లే మార్గాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనదారులకు స్పష్టంగా తెలిసే విధంగా రూట్ మ్యాప్‌లు, మార్గ సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించాలని ఆదేశించారు. నిమజ్జన కేంద్రం వద్ద తగినంత లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనానికి వచ్చే భక్తులు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని ఎస్పీ తెలిపారు.

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.** గణేష్ శోభాయాత్ర జరిగే మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. శోభాయాత్ర మార్గంలో సాధారణ ప్రజలు, ఇతర వాహనాల రాకపోకలను అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ శోభాయాత్ర సమయంలో భక్తులకు, వాహనదారులకు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**నిమజ్జనాలను వాయిదా వేయొద్దు:** గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు, భక్తులు బుధవారం రోజునే నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని, ఎలాంటి కారణాలతోనూ నిమజ్జనాలను వాయిదా వేసుకోవద్దని ఎస్పీ సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**శోభాయాత్రలో యువత సంయమనం పాటించాలి.....** గణేష్ శోభాయాత్రలో యువత ఆదర్శంగా నిలవాలని ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూచించారు. ఎవరితోనూ గొడవలకు దిగకుండా, వివాదాలకు దూరంగా ఉంటూ సోదరభావం, శాంతియుత వాతావరణంలో శోభాయాత్రను నిర్వహించాలన్నారు. సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తిశ్రద్ధలతో గణేష్ శోభాయాత్రను నిర్వహించుకోవాలని సూచించారు. డీజేలు, అధిక శబ్దాలతో కూడిన సౌండ్ సిస్టమ్స్, బాణసంచా వంటి వాటికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేందుకు పట్టణ ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు, భక్తులు పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ నరసింహ ఐపీఎస్ కోరారు. అన్ని శాఖల సమన్వయంతో, ప్రజల సహకారంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ శివ శంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పట్టణ ఎస్ఐలు, ఇతర శాఖ సిబ్బంది ఉన్నారు.

# కేటీఆర్ నీ పతనం ఈ నెల 30 నుండి మొదలు కాబోతుంది

- రేవంత్ రెడ్డి సభ సిరిసిల్ల లో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పడుతుంది...
- పది సంవత్సరాలలో రాజన్న ఆలయానికి నయా పైసా ఇవ్వనిహోహోకేటీఆర్ కేసీఆర్ రాజన్న ఆలయానికి వచ్చి ముక్కు భూమికి రాసి రాజన్న ను క్షమాపణ కోరాలి..
- సెప్టెంబర్ 30న సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి...
- లక్ష మందితో భారీ బహిరంగ సభ...
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** కేటీఆర్ నీ పతనం ఈ నెల 30 నుండి మొదలు కాబోతుందిని,రేవంత్ రెడ్డి సభ సిరిసిల్ల లో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పడుతుందని, సెప్టెంబర్ 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహిస్తున్నామని ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..మంగళవారం వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూహోహోరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు భవిష్యత్‌లో ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు..సిరిసిల్లలో రేవంత్ రెడ్డి సభ ప్రకటనతో బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైందని విప్ అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల చేనేత రంగానికి, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులకు, జిల్లా అభివృద్ధికి చేసిన కృషిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి సభతో సిరిసిల్లలో రాజకీయంగా కొత్త చర్చ ప్రారంభమవుతుందని, కేటీఆర్ రాజకీయ పతనం సెప్టెంబర్ 30 నుంచి మొదలవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్, కేసీఆర్ రాజన్న సన్నిధికి వచ్చి గతంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఫామ్‌హౌస్ సంస్కృతిని బీఆర్ఎస్ తీసుకొచ్చిందని ఆరోపించిన ఆది శ్రీనివాస్.. ఎర్రవెల్లి, రంగనాయకసాగర్, జన్వాడ తదితర ప్రాంతాల్లోని ఫామ్‌హౌస్‌ల అంశాన్ని ప్రస్తావించారు. 22ఏ భూముల అంశంలో పేదలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 22ఏ జాబితాలో ఉన్న పేదల ఇళ్లకు పట్టాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిరిసిల్లలో భూముల వ్యవహారంపై తమ వద్ద ఉన్న అంశాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని చెప్పారు.సభకు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేలా గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ గ్రామానికి ఎన్ని బస్సులు అవసరమో ముందుగానే తెలియజేస్తే జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్సులను ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలాల వారీగా ప్రజలను సమీకరించడంతో పాటు వివిధ సామాజిక, రాజకీయ వర్గాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకుల సమన్వయంతో సభను విజయవంతం చేయాలని కోరారు.చేనేత రంగానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్లకు పైగా బకాయిలు మిగిలాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను చెల్లించడంతో పాటు చేనేత కార్మికులకు పని కల్పించే చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. గత ఏడాది సుమారు 6.66 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్లు ఇవ్వడంతో పాటు పాఠశాల యూనిఫామ్‌లు తదితర ఆర్డర్ల ద్వారా పవర్‌లూమ్, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు సుమారు 4.60 కోట్ల మీటర్ల చీరల ఉత్పత్తికి ఆర్డర్లు ఇచ్చినట్లు వివరించారు.చేనేత కార్మికులకు సుమారు రూ.49 కోట్ల రుణమాఫీ చేసినట్లు, రూ.50 కోట్లతో యార్న్ డిపోను ఏర్పాటు చేసి, ఇప్పటివరకు సుమారు రూ.69 కోట్ల విలువైన యార్న్‌ను 90 శాతం సబ్సిడీపై అందించినట్లు విప్ పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధికి హామీలు ఇచ్చినా ఆశించిన స్థాయిలో నిధులు విడుదల కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు సుమారు రూ.250 కోట్ల మేర నిధులు వెచ్చిస్తున్నట్లు పేర్కొంటూ, ఆలయ రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు.కలికోట సూరమ్మ ప్రాజెక్టు భూసేకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.80 కోట్లు విడుదల చేసి పనులను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుతం సుమారు రూ.1,000 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22.25 లక్షల కుటుంబాలకు సుమారు రూ.20,650 కోట్ల రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను కూడా సభలో ప్రజలకు వివరించాలని సూచించారు.వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో దశలో 2,000 ఇళ్లను మంజూరు చేస్తున్నామని, గతంలో ప్రారంభ దశలో 3,500 ఇళ్లను మంజూరు చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను పెద్ద సంఖ్యలో సభకు తీసుకురావాలని సూచించారు.2018--19 కాలంలో ధరణి వ్యవస్థను ఉపయోగించుకుని పెద్ద ఎత్తున భూములు బదలాయింపు జరిగాయని ఆరోపిస్తూ, అర్హులైన పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.22-ఎ పరిధిలో నష్టపోయిన పేదల భూముల పరిష్కారం చూపడంతో పాటు, ఆ భూములపై పేదలు నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వెల్లడించిన విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు.బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్ సంస్కృతి పెరిగిందంటూ విప్ తీవ్ర విమర్శలు చేశారు. ఎర్రవెల్లి, రంగనాయకసాగర్, జన్వాడ, అజీజ్‌నగర్, మొయినాబాద్ తదితర ప్రాంతాల్లో కొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన ఫామ్‌హౌస్‌ల చుట్టూ ప్రభుత్వ, అసైన్డ్, శిఖం తదితర భూముల అంశాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు ఇప్పటికే వెల్లడించిన వివరాలు, అధికారిక రికార్డుల ఆధారంగా వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, భూముల వ్యవహారాలపై ప్రభుత్వంహోహోపరిశీలనలు చేస్తుందన్నారు..జిల్లా ఏర్పాటు కోసం ప్రజలు, ఉద్యమకారులు చేసిన పోరాటం ఫలితంగానే జిల్లా ఏర్పడిందని, దీనిని ఒక్క వ్యక్తి సాధించిన విజయంగా ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు.జిల్లా కేంద్రానికి విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు రావడం సహజ ప్రక్రియలో భాగమని, వాటి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సెప్టెంబర్ 30 సభ విజయవంతానికి గ్రామస్థాయి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ప్రతి గ్రామానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, బస్సుల ద్వారా ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సెప్టెంబర్ 30న సిరిసిల్లలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ద్వారా గత 1,000 రోజుల కాంగ్రెస్ పాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, భవిష్యత్‌లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే కార్యాచరణను ప్రజలకు వివరించనున్నట్లు విప్ తెలిపారు..



**సభా స్థలిని పరిశీలించిన విప్....** సన్నాహక సమావేశం అనంతరం ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి సీఎం సభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా చిట్యాల మండలం గోపాలపురం గ్రామం లో అనారోగ్యంతో హాస్పిటల్లో బారిన పడి చికిత్స చేయించుకున్న, నూనెటి వనిత కు బిల్లులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు రూ:16000/ పదహారువేలు చెక్కును మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి చెక్కును వారి కుటుంబ సభ్యులకు చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, సేవాదళ జిల్లా అధ్యక్షులు ఏకు రవీందర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుగంటి రాజయ్య, శ్రీరామ్ నాగరాజు, నూనేటీ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో వినాయక మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ...

- గాయపడిన కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం....



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద చైర్పర్సన్ డాక్టర్ సంధ్యారాణి బి రాజా రమేష్ ల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత బి శ్రీనివాస్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వినాయకుడి చేతిలోని లడ్డు వేలం పాట నిర్వహించగా కౌన్సిల్ సభ్యులు 12,500 రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు.లడ్డు వేలం పాట ద్వారా వచ్చిన పైసలతో కలిపి ఛైర్పర్సన్ స్వంతంగా 2500 రూపాయలను మున్సిపాలిటీ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఎముర్ల ఎల్లయ్య అనే కార్మికుడికి వైద్య ఖర్చుల కోసం మొత్తం పదిహేను వేల రూపాయలను కార్మికుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గాయపడిన కార్మికుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. సహాయమందించిన చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** రాష్ట్రంలో కుష్టు వ్యాధి రహిత సమాజ స్థాపన దేయంగా వైద్య సిబ్బందితోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఉమ్మడిగా కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం పిలుపునిచ్చింది రెండు రోజులపాటు ఈ బృందం జిల్లాలో పర్యటించనున్నది దేశంలోనే అత్యధికంగా కేసులు నమోదైనటువంటి జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి రికార్డు స్థాయిలో ఉన్నది , జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులు మొత్తం 35 మంది ఉండగా 29 ఎంబి కేసులుగా 6 పీబీకేసులుగా నమోదయి ఉన్నవి ఎంబి కేసులో అంటువ్యాధి ఒకరి నుండి ఒకరికి జబ్బు వ్యాపించడానికి దోహదం చేస్తాయి, చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నవారు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి చికిత్స పొందవలెను రాష్ట్రం బృందం ఆదేశాల మేరకు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని రేగొండ ,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాల్లో మండల వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు ,డాక్టర్ అనూష, ఆధ్వర్యంలో వైద్యాధికారులు విస్తృత తనిఖీలు క్షేత్రస్థాయి లో నిర్వహించారు ,ఈ సందర్భంగా వైద్య బృందం స్థానిక ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పీహెచ్సీ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తూ సలహాలు సూచనలు చేశారు. కుష్టు వ్యాధిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర బృందం సిబ్బందిని ఆదేశించారు. వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ఎం డి టి మాత్రల సహాయంతో పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని తద్వారా ఎలాంటి అంగవైకల్యం కలగకుండా నివారించవచ్చని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు, ఎల్ సి డి సి కుష్టు వ్యాధి సర్వే పై ప్రత్యేక అవగాహన కల్పించారు ,అనంతరం పి. హెచ్.సికి సంబంధించిన రికార్డులను, నివేదికలను, కేస్ కార్డులను, నిశితంగా పరిశీలించిన ఉన్నదా అధికారులు సిబ్బందికి పలు కీలక సూచనలు సలహాలు అందించారు అనంతరం జిల్లాలోని ఆర్ బి ఎస్ కే టీం తో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ రాష్ట్ర అధికారి, డైరెక్టర్ డాక్టర్ వీరకుమార్ సి.ఎల్.టి.ఆర్.ఐ , డాక్టర్ నాగరాజు సివిల్ సర్జన్, డాక్టర్ రాజు సివిల్ సర్జన్, వెంకటేశ్వర చారి డిప్యూటీ పిఎమ్ఓ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్, పీఎమ్ఓ బొజ్జ నాయక్, మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు.

# అంకుసాపూర్ గ్రామంలో రాష్ట్ర రూలర్ డెవలప్మెంట్ జాయింట్.కమిషనర్ సుదర్శన.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామసభ కి రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో. ఉపాధి కూలీలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారని అందులో భాగంగా. VBG.RAMG. ప్లానింగ్ గ్రామసభ కి రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ హాజరు కావడం జరిగిందని. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న పనులను వాటి వివరాలు గురించి మ్యాప్ ద్వారా కమిషనర్ కి వివరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. ఎంపీడీవో. రమేష్. డి ఆర్ డి ఓ. ఏపీడి. నర్సింలు. ఏపీవో. శ్రీనివాస్. జే ఈ. టి ఏ ఎస్. గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి. వార్డు సభ్యులు. ఉపాధి కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఐని సత్కరించిన ఆర్టిఐ నాయకులు.




**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ పోలీస్ కార్యాలయంలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్, గా బాధ్యతలు చేపట్టిన వై సతీష్ కు మంగళవారం రోజున పుష్పగుచ్చమిచ్చి ఘనంగా శాలువతో సత్కరించిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, అయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఆర్టిఐ ఉపయోగపడుతుందని అన్నారు , సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని ప్రభుత్వాధికారులు ప్రజలకు జవాబుదారుతనం ఉండాలని నూతన సీఐ అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల ఆర్టిఐ మండల కన్వీనర్ ఏలేటి రామ్ రెడ్డి,దేవరకొండ సత్యనారాయణ గుర్రపు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా వేముల వైశాలి

- పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తా....
- సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ మహిళా సభ్యులు వేముల వైశాలి...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల పట్టణానికి చెందిన సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ మహిళా సభ్యులు వేముల వైశాలికి భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. బీజేపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎం. శిల్పారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిలను ప్రకటించగా, కామారెడ్డి జిల్లా బాధ్యతలను వేముల వైశాలికి కేటాయించారు.ఈ సందర్భంగా వేముల వైశాలి మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై బాధ్యతలు మరింత పెరుగుతున్నాయని, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ మహిళలను పార్టీతో మరింత అనుసంధానం చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి



- యాదగిరిగుట్టలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం...
- రక్తదానం--ప్రాణదానం" సందేశంతో సేవా కార్యక్రమం..
- రక్తదానం చేసిన కరెంకొండ సుధీర్ నేత, కోడూరి రాజు..

**యాదాద్రి యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. "రక్తదానం--ప్రాణదానం" అనే సందేశంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో యువత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరెంకొండ సుధీర్ నేత, కోడూరి రాజు స్వచ్ఛందంగా రక్తదానం చేసి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా చేయాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ఒక వ్యక్తి చేసే రక్తదానం అత్యవసర సమయంలో మరొకరి ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై, స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# చేతబడి పేరుతో వృద్ధ మహిళను చిత్రహింసలు

- వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి రాదండి దేవేందర్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం జింకలగూడెంలో చేతబడి చేసిందనే అనుమానంతో ఎస్కే సకినా బీ అనే వృద్ధ మహిళను కొందరు గ్రామస్తులు చిత్రహింసలకు గురిచేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం తీవ్ర ఆందోళనకలిగిస్తుందని తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు రాదండి దేవేందర్ అన్నారు.స్థానిక సమాచారం ప్రకారం.. చేతబడి చేసిందనే అనుమానంతో సకినా బీని వేధించడంతో పాటు తాళ్లతో కొట్టారని, చెట్టుకు మేకులు కొట్టి వాటిపైకి ఎక్కించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని దేవేందర్ గుర్తు చేసారు. చేతబడి, మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో ఎవరినైనా హింసించడం, అవమానించడం, దాడులకు పాల్పడటం అమానవీయమైన చర్య. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని దేవేందర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేసారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా స్పందించి, ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయించి, బాధ్యులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని బాధిత వృద్ధ మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు ఆమెకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలిఆయన అన్నారు.అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్రీయ దృక్పథంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఇలాంటి అమానవీయ ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని దేవేందర్ సూసించారుబాధితురాలికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ఆమెకు అవసరమైన వైద్యం, రక్షణ, న్యాయ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని దేవేందర్ డిమాండ్ చేసారు. ఈ ఘటనలో వాస్తవాలు నిర్ధారించి, బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని దేవేందర్ డిమాండ్ చేశారు

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** చిట్యాల మండల ప్రెస్ క్లబ్-2 సభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి జర్నలిస్టుల సమస్యలను నేరుగా వివరించి వినతిపత్రం అందజేశారు.ప్రెస్ క్లబ్-2లోని అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు లేని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే చిట్యాల ప్రెస్ క్లబ్-2కు సొంత భవనం నిర్మించుకునేందుకు స్థలం లేదా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రెస్ క్లబ్-2 సభ్యుల వినతిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సానుకూలంగా స్పందించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్-2 అధ్యక్షుడు శీలపాక ప్రణీత్ కుమార్, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల ఓదెలు, ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, కోశాధికారి పాముకుంట్ల చందర్, సహాయ కార్యదర్శి మ్యాదరి సునీల్, గొర్రె అనిల్, కార్యవర్గ సభ్యులు జన్నె యుగేందర్, కంచర్ల శ్రీను, మాసు కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల సంఘం అధ్యక్షురాలిగా రామజ్యోతి ఎంపిక



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల సంఘం అధ్యక్షురాలిగా కార్తీక గ్రామ సంఘం అధ్యక్షురాలు చిరుత రమజ్యోతి ఎంపికయ్యారు.ఈరోజు పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అందరి అంగీకారంతో రమజ్యోతిని ఏకగ్రీవంగా ఎంచుకున్నారు. అనంతరం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమజ్యోతి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. పిల్లలకు మంచి చదువు, మంచి వసతులు అందేలా చూస్తానని, తల్లిదండ్రులు అందరూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచాలని కోరారు.పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. నూతన అధ్యక్షురాలికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సర్ కార్యక్రమం..పాల్గొన్న ఎమ్మార్వో సమ్మక్క



**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం గడువు సమయం దగ్గర పడడంతో దుగ్గొండి మండల ఎమ్మార్వో సమ్మక్కలతో పాటు ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి,అధికారులు జెట్ స్పీడ్ తో నిర్వహిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో సమ్మక్క దుగ్గొండి మండలంలోని కేశవాపురం, ముద్దునూరు,గుడ్డెల్గులపల్లి, మైసంపల్లి, గ్రామ పంచాయతీలలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.

# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు..



▶▶పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు...

▶▶25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం..

▶▶భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది...

▶▶జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి..

▶▶100 మంది ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం...

▶▶మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

▶▶ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి ప్రథమ ప్రాధాన్యత..

▶▶సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం...

▶▶ఎడ్యుకేషనల్ హబ్ గా పటాన్చెరు..

▶▶ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...



**పాటన్చేరు, నేటిధాత్రి:** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఒక విద్యార్థి ఉత్తమ పౌరుడుగా ఎదగడంలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్ర అభినందనీయమని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ.. ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ.. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్న స్వయంగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముందుంటారని కితాబుని ఇచ్చారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైతం ప్రోత్సాహకాలు అందించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు..ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. గురువులకుపాదాభివందనం పేరుతో తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమానికి మంత్రముగ్ధులైన ఎమ్మెల్యే జిఎంఆర్.. స్వయంగా 26వేల రూపాయల నగదు బహుమతి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని మున్నూరు కాపు సంఘం వినాయక మండపంలో మంగళవారం కుంకుమ పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు డా.సిరంగి సంతోష్ కుమార్ హాజరై మహిళలకు చీరలు బహుకరించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్, మెంతుల సురేష్, మేకల కిరణ్,ఆకుల శ్రీకాంత్,ఆకుల వెంకటేష్,ఆకుల రాజేష్,మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కోటి 6 లక్షలకుపైగా స్మార్ట్ రేషన్ కార్డుల జారీ

▶▶కోదాడ నియోజకవర్గంలో 98,959 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ....

▶▶ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...



**కోదాడ, నేటిధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తోందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా మంగళవారం కోదాడ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. చిలుకూరు, కోదాడ, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతె మండల కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మంచి నాణ్యత కలిగిన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భారీ స్థాయిలో స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తున్నదన్నారు. కోదాడ నియోజకవర్గంలో మొత్తం 98,959

**మండలాల వారీగా పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల వివరాలు ఇలా ఉన్నాయి:**

▶▶అనంతగిరి మండలం: 11,292 కార్డులు

▶▶చిలుకూరు మండలం: 13,727 కార్డులు

▶▶కోదాడ మండలం: 33,296 కార్డులు

▶▶మోతె మండలం: 15,621 కార్డులు

▶▶మునగాల మండలం: 14,805 కార్డులు

▶▶నడిగూడెం మండలం: 10,221 కార్డులు

కోదాడ నియోజకవర్గంలోని మొత్తం 2,80,792 యూనిట్లకు మూడు నెలల కాలానికి 5,386.866 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రత మరింత బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బొక్కలగుట్టకు భద్రతా భరోసా..



▶▶హైవేపై ప్రమాదాల నివారణకు డీసీపీ భాస్కర్ ప్రత్యేక చొరవ...

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** జాతీయ రహదారిపై తరచూ ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రమాదాల నేపథ్యంలో బొక్కలగుట్ట గ్రామస్థుల భద్రతకు మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు.గాంధారీ మైసమ్మ ఆలయం సమీపంలోని జాతీయ రహదారిపై అధికారులతో డీసీపీ సమావేశమై బొక్కలగుట్ట గ్రామం నుంచి హైవేకు రాకపోకలు సాగించే వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. గ్రామం నుంచి హైవేకు చేరుకునే మార్గంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉన్నందున సర్వీస్ రోడ్డును వెడల్పు చేయడంతో పాటు వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా గ్రామస్థులు హైవేను సురక్షితంగా దాటేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామస్థుల మరో ప్రధాన సమస్య అయిన బస్టాండ్ ఏర్పాటుపై కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతామని డీసీపీ భాస్కర్ హామీ ఇచ్చారు.గ్రామస్థుల భద్రత, సౌకర్యాల కోసం ప్రత్యేకంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న డీసీపీ భాస్కర్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ రమేష్, ఎస్సై శ్రీధర్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోలిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి రూరల్ మండలం కమలాపూర్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పై ఆత్మ పథకాల అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి. బాబు రావు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సేంద్రియ పదాతలు, జీవామృతం, సేంద్రియ ఎరువుల తయారీ వాటి వినియోగం పై కలిగే ప్రయోజనలా గురించి రైతులకు వివరించడం జరిగింది ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో సాగు చేయడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. రసాయన ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి ఆధారిత పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ ఇ ఓ సుమలత గ్రామ సర్పంచ్ సభవత్ వెంకటరామ్ రైతులు పాల్గొన్నారు

# నీటి కష్టాలకు చెక్...
## సర్పంచ్ సమర్థవంతమైన పాలన



▶▶ఉప్పరపల్లిలో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ సునీత కుమారస్వామి

**కేసముద్రం, నేటిధాత్రి:** గ్రామంలోని మూడో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు తక్షణమే పరిష్కారం చూపారు సర్పంచ్ ఏర్పుల సునీత కుమార స్వామి. మూడవ వార్డులో తాగునీటి ఎద్దడితో నివాసితులు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ క్షేత్రస్థాయి పరిశీలన జరిపి సమస్యను నివారించారు. సర్పంచ్ త్వరితగతిన స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించడంపై గ్రామస్థులు, వార్డు ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆమె సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జీజుల సందీప్, రాజబోయిన శ్రీనివాస్, గ్రామ పంచాయతీ (జీపీ) సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట మహిళా ప్రత్యేక జైలులో పక్కాగా భద్రతా ఏర్పాట్లు

▶▶నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి...

▶▶మహిళా ప్రత్యేక కారాగారాన్ని సందర్శించిన ఏసిపి,జైలర్ స్రవంతి, సీఐ శ్రీనివాస్...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మహిళా ప్రత్యేక జైలులో పక్కాగా భద్రతా ఏర్పాట్లు జరిగినట్లు నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలోని మహిళా ప్రత్యేక కారాగార ప్రాంగణంలో మంగళవారం ఉన్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సంపేట సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) రవీందర్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఎం. శ్రీనివాస్ జైలును సందర్శించి క్షేత్రస్థాయిలో భద్రతా వ్యవస్థలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.కారాగార జైలర్ కే. స్రవంతి నేతృత్వంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో భాగంగా జైలు ఆవరణలోని ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, వాచ్ టవర్లు, కాంపౌండ్ వాల్ పరిసరాలు మరియు కీలకమైన సెక్యూరిటీ పాయింట్లను అధికారులు నిశితంగా పరిశీలించారు. అలాగే జైలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ నిఘా కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎసిపి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కారాగారంలో భద్రత పక్కాగా ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జైలు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది నిబంధనలను కఠినంగా పాటించాలని, లోపలికి వచ్చే సందర్శకులతో పాటు ప్రతీ వస్తువును సరిగ్గా తనిఖీ చేసిన తర్వాతే అనుమతించాలని ఆదేశించారు. ఖైదీల భద్రత, ఆరోగ్యం మరియు వారి సంక్షేమానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జైలర్ కే. స్రవంతితో సుదీర్ఘంగా చర్చించారు. అత్యవసర సమయాల్లో జైలు సిబ్బందికి, స్థానిక పోలీసులకు మధ్య వేగవంతమైన సమాచార మార్పిడికి ప్రత్యేక సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా కార్యక్రమంలో పలువురు పోలీస్, జైలు శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణీలు బాలింతలకు తల్లిదండ్రులకు వివరించాలి.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తొమ్మిదవ పోషణ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా. జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రతి మంగళవారం 10 నిమిషాలకు ఈ కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని. కేంద్రాల సేవలు. వసతులు. మెరుగుపరచడం. పోషకాకర పంపిణీ. బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై సూచిస్తూ. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పరిధిలో ఉన్న గర్భిణీలు.

బాలింతలు పిల్లలు అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతినెల తల్లిదండ్రుల బాధ్యతగా ఆరు ఏండ్లలోపు.

పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు బరువు నమోదు చేయించాలని. దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని ప్రతినెల పిల్లల ఎత్తు బరువు నమోదు చేయడంతో పాటు. అంగన్వాడి కేంద్రంలో బాలామృతం తో పాటు ఇతర పోషక లు అందిస్తారని. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం అందుతుందని ఆట పాటలు .బొమ్మల. ద్వారా విద్యాబుద్ధులు చెబుతారని. సూపర్వైజర్లు. సిడిపిఓలు. అంగన్వాడి కేంద్రాల్లో తనిఖీ చేయాలని. పిల్లల ఆరోగ్య శ్రీ. భవిష్యత్తు తల్లిదండ్రుల బాధ్యత అని. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని. గర్భిణీలు బాలింతలు. మహిళలు. తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని. కూరగాయలు ఆకుకూరలు. నువ్వులు. బెల్లం. మునగ ఆకులు. కాయలు ఆహారంలో భాగంగా తీసుకోవాలని. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని. తీవ్రమైన పోషకాహార లోపం. మధ్యస్థ. తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్నీ అంగన్వాడి కేంద్రాల్లో పోషక ఆహారం అందించాలని. అలాగే ఐదు సంవత్సరాల లోపు గల ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే. సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని ఎదుగుదల లోపాలు. పిల్లలు. చెవిటి. మూగ. మానసిక బుద్ధి మధ్యం. నడవలేని వాళ్లు. పుట్టుకతో వచ్చే లోపాలు. మెదడుకు సంబంధించిన సమస్యలు సరిగ్గా మాట్లాడలేని పిల్లలు. రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల ద్వారా సమాచారం తో వైద్యుల వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని. వీరికి ఆర్ బి ఎస్.కె. వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని. డి ఈ ఐ సి. కేంద్రానికి తరలించి వైద్యుల సేవలు అందిస్తారని ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత వైద్య సేవలు హైదరాబాదులో అందిస్తారని. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజశీ. జిల్లా వైద్య అధికారి ఎంజెలా అల్ఫ్రెడ్. ఇంచార్జి తాసిల్దార్ మురళి. ఎంపీడీవో రమేష్. వైద్య. ఐ సి డి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కాంపిటీషన్--2026లో భూపాలపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.

ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

పాటల పోటీల్లో బీఎస్సీ ఎంపీసీఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కే. ప్రజ్ఞ ప్రథమ బహుమతి సాధించగా, బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వి. మమత ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ పోటీలో బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థి ఎస్. వికాస్ ద్వితీయ బహుమతి సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చారు.జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఏ. రమణ రావు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందిస్తూ, విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక, సృజనాత్మక రంగాల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు సైతం బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం.. సమగ్ర అభివృద్ధే ధ్యేయం

▶▶ఈదుల నాగులపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం..

▶▶3 లక్షల రూపాయల విరాళం..



**పాటన్చేరు, నేటిధాత్రి:** నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఉదయం ఆయన ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈదుల నాగులపల్లిలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షలు అందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డిఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీకాంత్, నాగరాజు, శ్రీశైలం, నాయకులు రమేష్, చెన్నారెడ్డి, సాయి చరణ్ గౌడ్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒక కోటి 93 లక్షల రూపాయలతో సెంట్రల్ లైటింగ్..

**పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి....**



**పాటన్చేరు, నేటిధాత్రి:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు 2బీఎఖ ఫేజ్ 1 నుండి ఉస్మాన్ నగర్ వరకు గల ప్రధాన రహదారి పైన గల సెంటర్ మీడియన్ పైన ఒక కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ దీపాల ఏర్పాటు పనులకు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి వేళల్లో ప్రయాణించే ప్రజలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రహదారి మరింత సురక్షితంగా, సుందరంగా మారుతుందని పేర్కొన్నారు.పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, డిఈ కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో అల్పాహార పథకం ప్రారంభం

▸విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

▸జైపూర్ మండలంలో పాఠశాలలు,జూనియర్ కళాశాలలో ప్రారంభించిన అధికారులు...



**జైపూర్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే పథకాన్ని మంగళవారం జైపూర్ మండలంలో ప్రారంభించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహార పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు,తహసీల్దార్ వనజారెడ్డి,ఎస్ఐ భూమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజ్యలక్ష్మి,జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు,నాయకులు సీహెచ్.విశ్వంభరరెడ్డి, సంపత్‌రెడ్డి,మంతెన లక్ష్మణ్, అంబాల సంపత్,స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద పార్క్‌ను సందర్శించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు మంగళవారం ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని వివేకానంద పార్క్‌ను ఖదీణ మేనేజర్ సతీష్ గారితో కలిసి సందర్శించారు. తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో పార్క్ అభివృద్ధికి ప్రతిపాదించిన ప్లే ఎక్విప్‌మెంట్స్, ఓపెన్ జిమ్, మల్టీపర్పస్ కోర్టు తదితర పనుల పురోగతిపై ఖదీణ మేనేజర్ సతీష్ గారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పార్క్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులు మరియు యువతకుఅందుబాటులోకి తీసుకురావాలని సింధు ఆదర్శ్ రెడ్డి గారు కోరారు. ఈ కార్యక్రమంలో ఖదీణ సూపర్‌వైజర్ రాములు, సొసైటీ అధ్యక్షుడు బాలయ్య, ఉపాధ్యక్షుడు నారాయణ గౌడ్, రాములు, మాజీ కౌన్సిలర్ నాగమణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, చిన్నా, శ్రీనివాస్ ,రాకేష్ రెడ్డి, లక్ష్మి, స్వర్ణలత, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పూజలు



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మంగళవారం వివిధ గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీలో నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం రామచంద్రాపురంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ జిల్లా కోఆర్డినేటర్ చిన్నా తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొడవటంచ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం గ్రామ కమిటీ సమావేశం




**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండలం కొడవటంచ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పుకే శ్రావణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య లు మాట్లాడుతూ యువకుల బాధ్యత ఈ దేశానికి ఎంతో ముఖ్యమైనదని, యువత గ్రామ స్థాయి నుంచి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా భవిష్యత్తు కోసం ఆలోచించాల్సిన సమయంలో, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతను డ్రగ్స్, గంజాయి, మత్తు పానీయాల వైపు నెడుతున్నాయని విమర్శించారు. గుండాల మండలంలో 54 గ్రామాలు ఉండగా,146 బెల్ట్ షాపులు, వైన్ షాపుల ముసుగులో విచ్చలవిడిగా నడుస్తున్నాయని, ఈ షాపుల ముసుగులో గుట్కా,గుడుంబా, గంజాయి, డ్రగ్స్ ను స్వార్థ ప్రయోజనాల కోసం అమ్ముతున్నారని, దీంతో యువత భవిష్యత్తు రోజురోజుకూ మత్తులో మునిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చూస్తూ మౌనంగా ఉంటున్నారని అన్నారు. గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న 146 బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలన్నారు. గుడుంబా, డ్రగ్స్ మాఫియాను అరికట్టాలి, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించకపోతే యువతను, రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున మిలిటెంట్ పోరాటం చేస్తామని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, వజ్జ ధర్మరాజు, కోడెం కృష్ణయ్య, కొమరం శరత్, ఈసం కరుణ్, ఈసం భగ్యర్, ఈసం నరేష్, ఈసం క్రిష్ణ, రజనీకాంత్,కొటెం సుధాకర్,బాలరాజు,చీమల ప్రసాద్,చీమల సుందరాపు,కల్తి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు కాళేశ్వరం విచ్చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ ధార్మిక సలహాదారు గోవిందహరి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు, మంత్రి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సెరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహిక రుద్ర హోమం





**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహిక రుద్ర హోమాన్ని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. 150 మందికి పైగా జంటలు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆయనవోలు కృష్ణమూర్తి ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కూచన రవీందర్ మాట్లాడుతూ హన్వారణాంతమైన వినాయక ఉత్సవాల సమయంలో పద్మశాలి సంఘం లక్ష్యమన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పద్మశాలి జంటలని సామూహికంగా శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర హోమం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ పద్మశాలి సంఘంలో ప్రతి ఏట మట్టి గణనాథుని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాము శ్రీరాముల శంకరయ్య పెండెం ఏకాంబరం పెండెం వెంకటేశ్వర్లు బాల్నే జగన్ కొలాది గోపికృష్ణ శ్రీరాముల కోటేశ్వర్, పెండెం శివానంద్, రచ్చ శ్రీనివాస్, బాల్నే బాల్ లింగం వెంగళ బిక్షపతి పెండెం రాజు సామల రాజు పెండెం బిక్షపతి వెంగళ సదానందం బింగి ఉపేందర్ దుస్స రాము మార్తా అశోక్ బండారి శ్రీనివాస్ కందగట్ల రాజేందర్ గిరిపల్లి నరేందర్ జడల శ్రీనివాస్ సబ్బని రాజు మార్త సాంబయ్య శ్రీరాములశెట్టి గణపురం సురేష్ తో పాటు కుల బాంధవులు పాల్గొన్నారు.

## రూ.80 వేల లంచం తీసుకుంటూ జీపీవో పట్టివేత

▸సాదాబైనామా పట్టా మార్పిడి కోసం డిమాండ్ చేసినట్లు ఆరోపణ....

▸ఏసీబీ అధికారుల దాడితో భీమినిలో కలకలం...



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా భీమిని మండలంలో అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడి స్థానికంగా సంచలనం సృష్టించింది. సాదాబైనామా పట్టా మార్పిడి చేసేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జీపీవో దుర్గాప్రసాద్‌ను మంగళవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. భీమిని మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఫకీర్‌కు సంబంధించిన సాదాబైనామా పట్టా మార్పిడి చేసేందుకు జీపీవో దుర్గాప్రసాద్ లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా,వారి సూచన మేరకు మంగళవారం పథకం ప్రకారం లంచం తీసుకునే సమయంలో దాడి నిర్వహించారు. మహమ్మద్ ఫకీర్ నుంచి రూ.80 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ ఉప పోలీసు సూపరింటెండెంట్ మధు ఆధ్వర్యంలోని అధికారులు దాడి చేసి దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ విధుల్లో అవినీతికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జనాల కోసం ఏర్పాట్ల పరిశీలన..



▸పరిశీలించిన ఎమ్మార్వో సమ్మక్క, సీఐ శంకర్ రావు,ఎస్సై రావుల రణధీర్ రెడ్డి

**దుగ్గొండి, నేటిధాత్రి:** గణపతి నవరాత్రుల ఉత్సవాలతో నేపథ్యంలో గణేష్ విగ్రహాల నిమజ్జనాల ఏర్పాట్లను దుగ్గొండి మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఎమ్మార్వో సమ్మక్క, సీఐ శంకర్ రావు,ఎస్సై రావుల రణధీర్ రెడ్డిలు స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ తో కలిసి పరిశీలించారు. పెద్ద చెరువులో రైతు వేదిక సమీపంలో విగ్రహాల నిమజ్జనాలకు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సమ్మక్క, సీఐ శంకర్ రావు,ఎస్సై రావుల రణధీర్ రెడ్డిలు మాట్లాడుతూ వర్షాభావం లేనందున మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న చెరువులో నీరు అడగండిపోయాయని ఈ నేపథ్యంలో సరిపడ నీళ్లు ఉన్న చెరువుల్లో నిమజ్జనాలు చేయాలని సూచించారు. దుగ్గొండి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో నీరు సరిపడ ఉన్నందున మండల పరిధిలోని వివిధ గ్రామాల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకోవచ్చని కోరారు. మండలంలోని దుగ్గొండి, తిమ్మంపేట,నాచినపల్లి, మల్లంపల్లితో పాటు పలు గ్రామాల్లో గల ఎరువులలో నిమజ్జన ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతులు లేవని తేల్చి చెప్పారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన ఆ బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనాలు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి పదిగంటలోపు పూర్తి చేసుకోవాలని గణేష్ మండపాల నివాహకులకు సూచించారు. నిమజ్జనాల ఏర్పాట్ల వద్ద విద్యుత్తు లైటింగ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సర్పంచ్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు,విడిఓలు పాల్గొన్నారు.

## ఈసీఈలో కల్లకుంట సునీలకు పీహెచ్.డీ.



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పరిశోధక విద్యార్థిని కల్లకుంట సునీల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సెంట్రాలిటీ కొలతలపై దృష్టి సారించి, గ్రాఫ్ థియరీ టెక్నిక్ లను ఉపయోగించి కీలక నోడ్ గుర్తింపు ద్వారా వైర్ లెస్ సెన్సార్ నెట్ వర్కుల ఆప్టిమైజేషన్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఈఈసీఈ విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎ.శ్రీనివాస్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అంతర్ విభాగ పరిశోధన, వైర్ లెస్ సెన్సార్ నెట్ వర్కుల శక్తి సామర్థ్యం, విశ్వసనీయత, స్థితిస్థాపకత, డేటా ప్రసార సామర్థ్యాలను మెరుగుపరచడానికి గ్రాఫ్ థియరీ, గణాంకాలు, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లను ఏకీకృతం చేస్తుందని వివరించారు. ఈ పరిశోధనకు పర్యావరణ పర్యవేక్షణ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పారిశ్రామిక ఆటో మేషన్, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ, రక్షణ నిఘా వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయన్నారు. తన డాక్టరేట్ ప్రస్థానంలో, డాక్టర్ సునీల పది పరిశోధనా పత్రాలను ప్రచురించడమే గాక, ఐఐటీ హైదరాబాదు, బిట్స్ పిలానీ, హైదరాబాదు ప్రాంగణాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధనను సమర్పించారు. డాక్టర్ సునీల సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం నాయకత్వంతో పాటు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె పరిశోధన, వృత్తిపరమైన ప్రయత్నాలలో నిరంతర విజయం సాధించాలని వారు ఆకాంక్షించినట్టు తెలిపారు.

## పేదింటి పెళ్లికి ప్రభుత్వ భరోసా



**చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో 90 మంది లబ్ధిదారులకు చెక్కులు...**

**నెక్కొండ, నేటిధాత్రి:** పేద, నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం చెన్నారావుపేట, నెక్కొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహ సమయంలో పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ పథకాల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలానికి 56 మంది, నెక్కొండ మండలానికి 34 మంది లబ్ధిదారులకు కలిపి రూ.91 లక్షలకు పైగా విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు వేముల రాజ్‌కుమార్, మహమ్మద్ అబీబ్ అలీ, ఎంపీడీవో యసం లావణ్య, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పాలాయి శ్రీనివాస్, బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు న్యాయవాది తిరుమల చౌహాన్, వివిధ గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగులపై వేధింపులు, అసత్య ప్రచారాన్ని సహించేది లేదు.



**కాకతీయ విశ్వవిద్యాలయం, నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకులు, ఉద్యోగులపై అసత్య ప్రచారం, కక్షసాధింపు జరుగుతున్నాయంటూ విద్యార్థి సంఘాల నాయకులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు విశ్వవిద్యాలయ ఉపకులపతి, రిజిస్ట్రార్‌లకు వినతిపత్రం సమర్పించారు. ప్రొఫెసర్ ఎల్.పీ. రాజ్‌కుమార్ మరియు కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. మంథని శంకర్పై 'స్పాట్ వాయిస్' ఆన్‌లైన్ పత్రికలో అసత్య కథనాలు ప్రచురిస్తున్నారని, అలాగే ఆ ప్రచురణల వెనుక ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి ప్రమేయం ఉందని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన విశ్వవిద్యాలయ పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇటువంటి వ్యవహారాల్లో భాగస్వాములు కావడం విశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రొఫెసర్ ఎల్.పీ. రాజ్‌కుమార్ మరియు డా. మంథని శంకర్‌కు సంబంధించిన అంశాలపై విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ నియమించిన కమిటీలో ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి సభ్యుడిగా ఉన్నారని, కమిటీకి సంబంధించిన అంతర్గత విషయాలు బహిరంగంగా ప్రచారం అవుతున్నాయనే అంశంపై కూడా విచారణ జరపాలని కోరారు. అలాగే, ప్రొఫెసర్ మామిడాల ఇస్తారిపై గతంలో నమోదైనట్లు పేర్కొంటున్న ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంకు సంబంధించిన కేసు విషయాన్ని కూడా విశ్వవిద్యాలయ అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత కమిటీలో ఆయన సభ్యత్వంపై విశ్వవిద్యాలయ అధికారులు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, తమపై లేదా మాదిగ సామాజిక వర్గానికి చెందిన అధ్యాపకులు, ఉద్యోగులపై ఎటువంటి వివక్ష, వేధింపులు లేదా కక్షసాధింపు జరగకుండా విశ్వవిద్యాలయ పాలకులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 'స్పాట్ వాయిస్' ఆన్‌లైన్ పత్రికలో ప్రచురితమైన కథనాలపై వాస్తవాలను పరిశీలించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత వ్యక్తుల పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని వారు ఉపకులపతి, రిజిస్ట్రార్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ మాదిగ, మంద నరేష్, బోట్ల మనోహర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ముట్టడి: దున్నపోతుకు వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన

▸కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు శాపంగా మారింది: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆగ్రహం....

▸జాతీయ రహదారిపై రాస్తారోకో.. నిలిచిపోయిన ట్రాఫిక్ ....




**మునగాల, నేటిధాత్రి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు మళ్లీ మొదలయ్యాయని ఈ ప్రభుత్వం అన్నదాతలకు శాపంగా మారిందని (బీఆర్ఎస్) మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మునగాల సబ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ ఆయన ఆధ్వర్యంలో మంగళవారం కరెంట్ ఆఫీస్ ను ముట్టడించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అధికారుల తీరుకు నిరసనగా ఒక దున్నపోతుకు వినతిపత్రం అందజేసి వినూత్నంగా నిరసన చేశారు. అనంతరం కార్యకర్తలు, రైతులతో కలిసి జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఒకవైపు సరైన వర్షాలు లేక సకాలంలో నీరందక పంట పొలాలు కళ్ళముందే ఎండి పోతుంటే ప్రభుత్వం కరెంట్ కోతలతో రైతులను మరింత కుంగదీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో రైతులకు నిరంతరం విద్యుత్ అందిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి అన్నదాతలకు కన్నీటి శోకాన్ని మిగులుస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## మండల స్థాయి SGF క్రీడా పోటీలు ప్రారంభం.

**క్రీడలు ఉజ్వల భవిష్యత్తుకు పునాది.**
**సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి.**



**బాలానగర్, నేటిధాత్రి:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలోని జనరల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి SGF క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో క్రీడా ప్రతిభ దాగి ఉందన్నారు. సరైన ప్రోత్సాహం, శిక్షణ లభిస్తే వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా జీవితంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పనిచేసే తత్వం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఎస్జీఎఫ్ పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, ప్రిన్సిపల్ సౌమ్య, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు సురేష్ కుమార్, అరుణజ్యోతి, మండలంలోని పీడీలు, పీఈటీలు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి : అదనపు కలెక్టర్ చంద్రయ్య**



**మంచిర్యాల, నేటిధాత్రి:** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని మతసామరస్యంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య సూచించారు. మంగళవారం లక్సెట్టిపేట మండలంలోని గూడెం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాలను తహసీల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్,ఎస్ఐ,మండల పంచాయతీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దీపాలు, క్రేన్లు,బారికేడింగ్,తాగునీరు, పారిశుధ్యం,రహదారుల శుభ్రత, వాహనాల రాకపోకలు,పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ల బృందాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సిబ్బంది,రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాత్రివేళల్లో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు క్రేన్లను ముందస్తుగా తనిఖీ చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, భక్తులు నీటిలోకి వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, నిమజ్జనం అనంతరం పూజా సామగ్రి, వ్యర్థాలను వెంటనే తొలగించేలా పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు,వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ చంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.



### సీజనల్ వ్యాధులకు చెక్..

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### డెంగీ నుంచి త్వరగా రికవరీ..

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

### చర్మ సంరక్షణకు..

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు..
# అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### మానసిక సమస్యలకు..

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

### మహిళల సమస్యలకు..

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపును పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నిషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### క్యాన్సర్ రాదు..

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

### మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# గాలిలో చెక్కర్లు బాలుడి కృష్ణ లీలలు? ఎపిసోడ్-2









# నిజాలు తట్టుకోలేక "నేటిధాత్రి" మీద "డీసీ" చిందులు?




## సుద్దపూస ముచ్చట్లు కాదు "బాలకృష్ణ" అక్రమ నిర్మాణాలు ఆపు?


నేటిధాత్రి
గాలిలో చెక్కర్లు బాలుడి కృష్ణ లీలలు? ఎపిసోడ్-1
డిసి బాలకృష్ణే డిక్టేటర్!?
ఆ బాలకృష్ణ 500 కోట్లు..ఈ బాలకృష్ణ 1000 కోట్లు?
ఆ బాలకృష్ణకు ఈ బాలకృష్ణ తాత?
హైడ్రా "సైసై".. ఎపిసోడ్-2 బాలకృష్ణ "సైసై"?
త్వరలో మీ "నేటిధాత్రి"లో

## "సీఎం రేవంత్ రెడ్డి" శాఖలో "డీసీ" అవినీతి చీడపురుగు?


- "డీసీ" బాలకృష్ణ అక్రమాలకు అంతులేదు.. లంచాలకు కొదువ లేదు!?
- ఎమ్మెల్యే పేరు చెప్పి అక్రమ నిర్మాణ దారుల నుంచి వసూళ్ల మీద వసూళ్లు?
- "నేటిధాత్రి" అంతు చూస్తానని డీసీ బెదిరింపులు?
- కేసులు పెట్టిస్తానని "నేటిధాత్రి" కి డీసీ హెచ్చరికలు?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136 , 9908658888

- "నేటిధాత్రి" కేసులకు భయపడే పత్రిక కాదు!
- 22 సంవత్సరాల ప్రయాణంలో "నేటిధాత్రి" కి బెదిరింపులు కొత్త కాదు!
- "నేటిధాత్రి" వార్తలు నిందలు కాదు నిజాలు!
- డీసీ సాగిస్తున్న అక్రమాలపై అక్షర సత్యాలు!

## గాలిలో చెక్కర్లు బాలుడి కృష్ణ లీలలు? ఎపిసోడ్-3
## "హైడ్రా"కు "కులం" అడ్డొచ్చిందా!?



త్వరలో మీ"నేటిధాత్రి"లో



- డీసీ బాలకృష్ణ మీద వెలువెత్తుతున్న నిరసనలు?

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హైడ్రాను తెచ్చి హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు లేకుండా చేస్తోంది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతోంది. పర్యావరణాన్ని పరిరక్షిస్తోంది. నగర జీవితం సుందరంగా, ఆహ్లాదంగా, ఆనందంగా వుండేందుకు ప్లాన్ చేస్తుంటే, మున్సిపల్ అదికారులు కొంత మంది ఆ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారు. అందులో మాదాపూర్ సిర్కల్ డిసి. బాలకృష్ణ అక్రమ నిర్మాణాలకు అవకాశం కల్పిస్తున్నారు. అక్రమ నిర్మానదారులకు అండగా నిలస్తున్నారు. నోటి మాటతో అక్రమ నిర్మాణాలకు అమనుతులిస్తున్నారు. ఇరుకు సందుల్లో తక్కువ స్థలంలో ఎన్ని అంతస్థులు నిర్మించుకుంటుంటే ఉపేక్షిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులను ప్రోత్సహిస్తున్నారు? అనే ఆరోణలు అనేకం వెల్లువెత్తుతున్నాయి. పైగా తన సొంత ప్రైవేటు సైన్యంతో హైడ్రా మార్క్ చేసిన ఇళ్ల కూల్చివేతలకు గురి కాకుండా కాపాడతామని అక్రమ నిర్మాణదారుల నుంచి పెద్దఎత్తున వసూళ్లు చేస్తున్నారన్న వార్తలు అనేకం వున్నాయి. ఓ వైపు అక్రమ నిర్మాణాలను కూల్చుకుంటూ పోతుంటే, ఆ పక్కనే అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. లంచాలు తీసుకుంటున్నారు. ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు గండి కొడుతున్నారు. హైడ్రాను అబాసు పాలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని కూడా ఇరుకున పెడుతుతన్నారు. మున్సిపల్‌శాఖను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రభుత్వం మేలుకోవాలి. మున్సిపల్ శాఖ పెద్దలు కళ్లు తెరవాలని ప్రజలు కోరుతున్నారు. వీటిపై నేటిధాత్రి ఆ డిసి బాలకృష్ణే డిక్టేటర్ అనే కథనాన్ని నేటిధాత్రి ప్రచురించింది. ఈ వార్తను చూసిను డిసి. బాలకృష్ణ కోపం కట్టలు తెంచుకున్నదట? నేటి ధాత్రి మీద చిందులేశాడట? నేటిధాత్రి అంతు చూస్తానని బెదిరిపులకు పాలుపడుతున్నట్లు తెలిసింది. నేటిదాత్రి మీదకేసులు నమోదు చేస్తానని హెచ్చరిస్తున్నట్లు కూడా విశ్వసనీయంగా తెలిసింది. నేటిధాత్రి రాసిని వార్తలు నిందలు కాదు. నిజాలు. జనం చెప్పిన మాటలు. బాదితుల రోధనలు. అక్రమ కట్టడాలకు బాలకృష్ణే ప్రోత్సహించి పీడించి లంచాలు తీసుకున్నట్లు చెబుతున్న బాదితులు మాటలు. ప్రభుత్వ పెద్దల పేర్లు, ప్రముఖులు పేర్లు, ఎమ్మెల్యేల పేర్లు, ఉన్నతాదికారుల పేర్లు చెప్పి డిసి బాలకృష్ణ వసూళ్లపై నేటిధాత్రికి అందిన విషయాలు మాత్రమే ప్రచురితం చేశాం. అవి నిజాలా..ఆరోపణలా అనేవి తేల్చాల్సిన డిసి. నేటిధాత్రి మీద చిందులు వేస్తే నిజాలు అబద్దాలు కావు. అభూత కల్పనలు అసలే కావు. తాను ఎవరి వద్ద లంచాలు తీసుకోలేదని నిరూపించుకోవాల్సిన బాద్యత డిసి. బాలకృష్ణ మీద వుంది. తాను ఎలాంటి అక్రమ కట్టడాలను ప్రోత్సహించలేదని చెప్పుకోవాల్సిన అవసరం డిసికి వుంది. హైడ్రా లక్ష్యాలకు తూట్లు పొడవం లేదని తేల్చాల్సిన అవసరం డిసికి వుంది. పైగా హైడ్రా పేరు చెప్పి కూడా అక్రమ వసూళ్లకు పాల్పడలేదని చెప్పగలిగే నిజాయితీ కావాలి. అంతే కాని నేటిధాత్రి మీద వీరంగం వేస్తే చాలదు. నేటిధాత్రి అంతు చూస్తానని బెదిరింపులకు భయపడేవాళు ఎవరూ లేరు. ఎందుకంటే 22 సంవత్సరాల సుధీర్ఘ ప్రత్రికా ప్రయాణంలో అనేక మంది అక్రమార్కులను వెలుగులోకి తెచ్చింది నేటిధాత్రి. అలాంటి వారు చేసిన బెదిరింపులు చూసింది. అవేమీ నేటిదాత్రికి కొత్తకాదు. డిసి.బాలకృష్ణ సాగిస్తున్నఅక్రమ దందాలపై ప్రభుత్వం రంగంలోకి దిగాలి. ఏబిసి అదికారులు విచారణ చేపట్టాలి. ప్రజల నుంచి మీడియాకు అందుతున్న నిజాలు నిగ్గు తేల్చాలి. డిసి. బాలకృష్ణ అవినీతి సంపాదన వెలికి తీయాలి. ఇదే నేటిధాత్రి కోరుకునేది. ఎందుకంటే డిసి. బాలకృష్ణ అక్రమాలకు అంతులేదని తెలుస్తోంది. లంచాలకు కొదవలేదని తెలుస్తోంది. పైగా హైడ్రా లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారనే సమాచారం చిన్నది కాదు. ఓ వైపు దేశంలోనే ఆరోగ్యవంతమైన, వాతావరణ యోగ్యమైన నగరంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక మంచి బృహత్తరమైన కార్యక్రమం ఏది చేసినా ఆరోపణలు సహజం. దాని ఫలితాలు, ఫలాలు అందినప్పుడు విమర్శలు చేసిన నోళ్లతోనే ప్రశంసలు కురిపించిన సందర్భాలు అనేకం వుంటాయి. అలాగే ఈ తరంలో కొంత మంది హైడ్రాను నిందించొచ్చు. కాని భవిష్యత్తు తరాలు హైడ్రాను ఎంతో ప్రశంసించే రోజులు దగ్గర్లోనే వున్నాయి. అక్రమార్కులకు హైడ్రా వల్ల ఇబ్బంది కలగొచ్చు. కాని మెజార్టీ ప్రజలకు హైడ్రా వల్ల ఎంతో మేలు జరుగుతోంది. అందుకే హైదరాబాద్‌లో హైడ్రాకు మద్దతుగా ప్రశంసలు కురిపిస్తూ ప్రజలు స్వచ్చందగా ర్యాలీలు చేస్తున్నారు. హైడ్రాకు అభినందనలు తెలియజేస్తున్నారు. సిఎం. రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కొన్ని దశాబ్ధాలుగా మురికి కూపాలుగా మారిపోయిన చెరువులను సుందమైన తటాకాలుగా తీర్చిదిద్దిన హైడ్రా పనితీరు చూసి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నగరం అందమైన ప్రపంచంగా మారుతుందని సంబరపడుతున్నారు. అలాంటి హైడ్రా లక్ష్యాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మున్సిపల్ శాఖ అదికారులకు వుంది. అభివృద్దికి ఆనవాలుగా హైడ్రా ముందడుగులు వేస్తుంటే, మున్సిపల్ అదికారులు ఆ వెనుకే అక్రమ కట్టడాలకు అనుమతులు ఇస్తూ పోతున్నారు. అయినా మీడియా చూస్తూ ఊరుకోవాలంటే ఉపేక్షించదు. ప్రభుత్వం దృష్టికి నిజా,నిజాల తీసుకోకుండా వుండదు. మున్సిపల్‌అధికారులు దుర్మార్గం ఎలా వుందంటే , ఓ వైపు హైడ్రా కూల్చి వేస్తున్న అక్రమ నిర్మాణాల పక్కనే అంతస్తుల మీద అంతస్థులకు అనుమతులు ఇవ్వడం సరైందేనా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులకు మున్సిపల్ అధికారులు అండగా వుండడాన్ని ప్రశ్నిస్తున్నారు. అగ్గిపెట్టె లాంటి భవనాలు, అంతస్థుల మీద అంతస్థులు నిర్మాణాలు చేసుకుంటూ పోతున్నారు. అక్కడక్కడ ప్రమాదాలు కూడా జరగుతున్నాయి. ఇటీవల అంజయ్య నగర్‌లో కొద్దిపాటి స్థలంలో నిర్మించిన ఓ భవనం కూలిపోయిన ఘటన ఇటీవలే జరిగింది. ఈ సంఘటనలో ఓ చిన్న ఉద్యోగి మీద చర్యలు తీసుకొని మున్సిపల్ శాఖ చేతులు దులుకున్నది. దానికి వెనుక జరిగిన ఘోరానికి పాపం డిసి. బాలకృష్ణ లాంటి అదికారులది కాదా? లంచాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం నేరం కాదా? ఇంత జరుగుతున్నా ఇంకా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారు? ఎందుకు ఇస్తున్నారు? నోటి మాటతో భరోసా ఇవ్వడం సరైందేనా? అంతిమంగా ప్రమాదం జరిగితే నిర్మాణదారులను బాధ్యులు చేయడం కాదా? ప్రజలన బలి చేయడం కాదా? ఒక్క మాటలో చెప్పాలంటే సిఎం. రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న మున్సిపల్‌శాఖలో డిసి. బాలకృష్ణ అవినీతి చీడ పురుగు అని ప్రజలే అంటున్నారు. ఇది నిజం కాదా? ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పట్టిన గ్రహణం బాలకృష్ణ అనే ఆరోపణలు ఆ శాఖ పెద్దలకు వినిపించడం లేదా? అంతే కాకుండా పెద్దల పేర్లు డిసి. బాలకృష్ణ వసూళ్లక పాల్పడుతుంటే పై అదికారులకు సమాచారమే లేదా? మాదాపూర్ సర్కిల్‌లో డిసి. బాలకృష్ణకు తెలియంకుండానే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని అనుకుందామా? అక్రమ నిర్మాణాలపై డిసి. సమీక్షలు నిర్వహించడంలేదా? వాటిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నట్లు? తన ప్రమేయం లేకుండా , అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే డిసి. ఎందుక ఉపేక్షిస్తున్నట్లు? ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు? రెండు రకాల ప్రశ్నలకు ఉత్పన్నమైప్పుడు సమాదానం చెప్పుకోవాల్సిన బాధ్యత డిసిది కాదా? అయితే డిసి. బాలకృష్ణ ఆదేశాలతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని అనుకోవాలి. లేకుంటే డిసికి తెలియకుండా జరుగుతుంటే వాటిపై ఆయన చర్యలు తీసుకోవాలి. కాని అక్రమ నిర్మానాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. నిర్మాణాల మీద చర్యలు మాత్రం శూన్యమైపోతున్నాయి. లోపం ఎక్కడుంది? ఎవరి వల్ల అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి? అనే వాటికి ఎవరు సమాదానం చెబుతారు? ప్రజా ప్రభుత్వానికి హైడ్రా ఒక వరం. డిసి. అక్రమ నిర్మాణాల అనుమతులు ప్రజలకు, ప్రభుత్వానికి శాపం!!

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999